చదవండి.. చదివించండి..

నేటి శుభోదయ

నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక

ప్రతిక్షణం.. ప్రజల కోసం...

నిరపేక్ష వార్తలు | నిజాయితీ జర్నలిజం | ప్రజల గొంతుక

వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి

మా వెబ్‌సైట్ www.netishubhodaya.com

వాట్సాప్ 96965 71571

మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!



RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



GK MEDIA Voice of People

CHANNEL NO. 433

SSLC CABLE NETWORK

SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది



ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 335 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | ఆదివారం 13 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-


# పువ్వాడ జన్మదిన వేడుక

## 88 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాల పంపిణీ



"14 సెప్టెంబర్ 2026 తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సీనియర్ నాయకులు, పెద్దలు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారి 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 'పువ్వాడ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఉచితంగా 88 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాలను పంపిణీ చేయనున్నారు"

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు

జాతీయ సీనియర్ CPI నాయకులు, ఖమ్మం.

వేదిక : రోటరీ క్లబ్, ఖమ్మం

తేదీ / సమయం : సెప్టెంబర్ 13వ తేదీన సాయంత్రం 4 గంటలకు






" మానవ సేవే మాధవ సేవ "

- పువ్వాడ ఫౌండేషన్




గరికపాటి వెంకట్రావ్

చైర్మన్, శ్రీ సిటీ, ఖమ్మం.

శ్రీ సిటీ

VILLAS | HOUSES | APRTMENTS | OPEN PLOTS



గరికపాటి విజయ్

CEO, శ్రీ సిటీ, ఖమ్మం.

చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
# నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 335 | సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | ఆదివారం 13 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

## వినాయక మండపాలకు
# ఉచిత విద్యుత్
- సీఎం రేవంత్ రెడ్డి

- గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి
- మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన
- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన .....

మిగతా 2 వ పేజీ లో..



# సహకారమే బ్రిక్స్ చోదకశక్తి
- ప్రధాని మోదీ

- సహకార స్ఫూర్తితోనే బ్రిక్స్ ముందుకు సాగుతోందన్న ప్రధాని మోదీ
- న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సులో నేతల భేటీ
- 'న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026'కు ఏకగ్రీవంగా ఆమోదం
- ఐక్యత చాటుతూ వృక్షోత్సవంలో పాల్గొన్న ప్రపంచ నేతలు

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** సహకార స్ఫూర్తితో ముందుకు సాగుతూ, మరింత సమ్మిళితమైన, సంపన్నమైన ప్రపంచాన్ని నిర్మించేందుకు బ్రిక్స్ సభ్యదేశాలు కట్టుబడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో శనివారం ప్రారంభమైన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఐక్యతకు...

మిగతా 2 వ పేజీ లో..

## రెండు ఆహార ఉత్పత్తులపై ఎఫ్ఎస్ఎస్ఏఐ కొరడా..

- షాలిమార్స్ ధనియాల పొడిలో అధిక మోతాదులో పురుగుమందుల అవశేషాలు
- ఆక్వాగ్రీ క్యారెజీనన్‌లో ప్రమాదకరమైన కాడ్మియం ఉన్నట్టు గుర్తింపు
- కంపెనీల అప్పీల్ తర్వాత రీ-టెస్టుల్లోనూ ఉత్పత్తులు సురక్షితం కావని నిర్ధారణ




2

## ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతమయ్యాయి : కిషన్ రెడ్డి

- రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన కిషన్ రెడ్డి
- ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు రక్షణశాఖ సమ్మతి తెలిపిందని వెల్లడి
- డీపీఆర్, మాస్టర్ ప్లాన్ ప్రక్రియ త్వరగా ముగించాలని నిర్ణయించామన్న కేంద్ర మంత్రి



2

## 25,000 క్యాబ్ డ్రైవర్ల సమ్మె..
### శంషాబాద్‌లో ప్రయాణికులకు ఇబ్బందులు

- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిలిచిపోయిన క్యాబ్ సేవలు
- సమ్మె బాట పట్టిన సుమారు 25,000 మంది డ్రైవర్లు
- ప్రభుత్వ జీవో 46 అమలు చేయాలని ప్రధాన డిమాండ్
- ఓలా, ఉబెర్, రాపిడో ఎయిర్‌పోర్ట్ రైడ్స్‌ను బహిష్కరించిన యూనియన్



2

## 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం - శ్రీధర్ బాబు



హైదరాబాద్ లో వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నామన్న శ్రీధర్ బాబు

దీని కోసమే క్యూర్ యాక్ట్ 2026ను రూపొందించామని వెల్లడి

హైదరాబాద్ ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ సిటీగా ఎదిగిందన్న మంత్రి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకోసమే ప్రత్యేకంగా 'క్యూర్ (CURE) యాక్ట్– 2026' శాసనాన్ని రూపొందించినట్లు శాసనసభలో ఆయన వెల్లడించారు. నగర పరిపాలనను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా సమన్వయంతో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ఈ కొత్త చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3...

2

### బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం..
## కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

- మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు
- వెంటనే రావాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం
- కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం
- సురేఖతో నేరుగా మాట్లాడిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్



2

## బీఆర్ఎస్ నేతలపై కేసులు..
### మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది? - కేటీఆర్

- బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన
- కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి
- మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న
- తెలంగాణ పోలీసులు నిందితులను కాపాడుతున్నారా? అని నిలదీత
- మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో రాజకీయ దుమారం

2



## ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా : మంత్రి పొంగులేటి

- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు
- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు
- బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు
- పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది
- అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22–ఏ నిషేధిత భూములపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని పొంగులేటి విమర్శించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత ప్రభుత్వం పాలన సాగించిందని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి అప్పగించారని, పోర్టల్‌పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి వేళల్లో రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. పోర్టల్‌లోని సాంకేతిక లోపాల వల్ల లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, వారి బంధువులు మాత్రమే లబ్ధి పొందారని, సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శాసనసభ సాక్షిగా తమ అక్రమాలు బయటపడుతుండటంతోనే గత పాలకులు చర్చ నుంచి పారిపోతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు.

# సహకారమే బ్రిక్స్ చోదకశక్తి

## - ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** ఉమ్మడి లక్ష్యాల సాధనకు ఈ వేదిక నిదర్శనమని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాల అధినేతలు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన వృక్షోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో పాటు ఇతర సభ్య, భాగస్వామ్య దేశాల నేతలు ప్రధాని మోదీతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నేతలందరూ ఒకరి చేతులు మరొకరు పట్టుకుని సామూహిక చిత్రానికి (గ్రూప్ ఫొటో) పోజులిచ్చి, తమ ఐక్యతను చాటిచెప్పారు. సదస్సులో భాగంగా 'సమ్మిళిత ప్రపంచ పాలన, బహుపాక్షికతను బలోపేతం చేయడం' అనే అంశంపై చర్చలు జరిగాయి. ఈ భేటీలో "న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026"ను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. బ్రిక్స్ కూటమి ఏర్పాటై 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రెండు ప్రత్యేక పోస్టల్ స్టాంపులను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "ఈ డిక్లరేషన్ మన ఉమ్మడి సంకల్పానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను సత్ఫలితాలుగా మార్చడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.

## 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం : శ్రీధర్ బాబు

**మొదటిపేజీ తరువాయి..** ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చాటిచెప్పారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్ ఎదిగిందని మంత్రి కొనియాడారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (GCC) ప్రధాన కేంద్రంగా మారిన హైదరాబాద్... రాష్ట్ర ఆర్థిక రంగానికి ప్రధాన గ్రోత్ ఇంజన్ అని గుర్తుచేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ 10.7 శాతం వృద్ధితో రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని... ఇందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలే సింహభాగం భాగస్వామ్యం వహిస్తున్నాయని ఆర్థిక గణాంకాలతో వివరించారు. ప్రస్తుతం నగరం ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేగంగా విస్తరించిన నేపథ్యంలో మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఓఆర్ఆర్ పరిధికి ప్రత్యేక కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, ప్రజా రవాణా, ట్రాఫిక్ నివారణ, చెత్త నిర్వహణ, వరదల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక శాఖలను ఒకే గొడుగు కిందకు తెచ్చి నగరపాలనను అంతర్జాతీయ ప్రమాణాలకు చేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

## ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతమయ్యాయి : కిషన్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరో ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు. ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (JUA) అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (IAF) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

## 25,000 క్యాబ్ డ్రైవర్ల సమ్మె..

### శంషాబాద్‌లో ప్రయాణికులకు ఇబ్బందులు

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో క్యాబ్ సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నుంచి దాదాపు 25,000 మంది క్యాబ్ డ్రైవర్లు సమ్మె చేపట్టారు. ఓలా, ఉబెర్, రాపిడో వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఎయిర్‌పోర్ట్ ట్రిప్పులను డ్రైవర్లు పూర్తిగా బహిష్కరించారు. ప్రభుత్వం 2022 డిసెంబర్ 9న జారీ చేసిన జీవో 46ను తక్షణమే అమలు చేయాలన్నది డ్రైవర్ల ప్రధాన డిమాండ్. ఈ జీవో ప్రకారం, ఎయిర్‌పోర్ట్ ప్రీపెయిడ్ సర్వీసులకు కిలోమీటరుకు రూ. 21 చొప్పున ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం తమకు కిలోమీటరుకు కేవలం రూ. 12 నుంచి రూ. 15 మాత్రమే అందుతున్నాయని యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ ఆరోపించారు. అంశంపై ఆగస్టు 31న కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు, కంపెనీల యాజమాన్యాలతో కీలక సమావేశం జరిగింది. జీవో నిబంధనల ప్రకారం ఛార్జీలు చెల్లించాలని అధికారులు ఆదేశించినప్పటికీ, సదరు కంపెనీలు వాటిని బేఖాతరు చేశాయని యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది. "మేము ఎలాంటి ప్రత్యేక సౌకర్యాలు కోరడం లేదు. మాకు దక్కాల్సిన చట్టబద్ధమైన ఛార్జీలతో పాటు వృత్తిపరమైన గౌరవం, సమానత్వం కావాలి" అని అన్నారు. ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించి, లిఖితపూర్వక హామీ ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే సంబంధిత భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేయాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది.

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ : సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ నేతలపై కేసులు..

### మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది? - కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..** అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు. ‘‘ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యా యి?’’ అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందరగోళం నేపథ్యంలో ముఖ్యమంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని కేటీఆర్ ఆరోపించారు.

## బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం..

# కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

**మొదటిపేజీ తరువాయి..** మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖ వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆమెకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఢిల్లీకి రావాల్సిందిగా పిలుపు అందింది. వెంటనే బయలుదేరి రావాలని పార్టీ పెద్దల నుంచి ఆమెకు సందేశం అందినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం నుంచి తొలగించిన మరుసటి రోజే హైకమాండ్ రంగంలోకి దిగడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది. నిన్న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, కొండా సురేఖతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, అధిష్ఠానం అండగా ఉంటుందని ఆమెకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సంభాషణ జరిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ నుంచి పిలుపు రావడం గమనార్హం. మంత్రి పదవి కోల్పోయి అసంతృప్తితో ఉన్న కొండా సురేఖను బుజ్జగించేందుకే అధిష్ఠానం ఈ చర్యలు చేపట్టినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆమెకు కేబినెట్ స్థాయి పదవిని అప్పగించే యోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అధిష్ఠానం పిలుపు మేరకు కొండా సురేఖ ఢిల్లీ పర్యటన తర్వాత ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## రెండు ఆహార ఉత్పత్తులపై ఎఫ్ఎస్ఎస్ఏఐ కొరడా..

**మొదటిపేజీ తరువాయి..** రెండు ప్రముఖ కంపెనీలకు చెందిన ఆహార ఉత్పత్తులు వినియోగదారుల ఆరోగ్యానికి సురక్షితం కావని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) శనివారం వెల్లడించింది. ప్రయోగశాల పరీక్షల్లో ఈ ఉత్పత్తులు నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో విఫలమవడంతో, వాటిని తక్షణమే మార్కెట్ నుంచి వెనక్కి తీసుకోవాలని (రీకాల్) సదరు కంపెనీలను ఆదేశించింది. నీలగిరి ఆయిల్ అండ్ అల్లైడ్ ఇండస్ట్రీస్‌కు చెందిన 'షాలిమార్స్ చెఫ్ – కొరియాండర్ పౌడర్', ఆక్వాగ్రి ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన 'క్యారెజీనన్' ఉత్పత్తులను నిలిపివేయాలని స్పష్టం చేసింది. నీల్‌గిరి ఆయిల్ కంపెనీ ప్రాంగణం నుంచి సేకరించిన 'షాలిమార్స్ చెఫ్' ధనియాల పొడి నమూనాలను పరీక్షించగా, అందులో అనుమతించిన పరిమితికి మించి పురుగుమందుల అవశేషాలు ఉన్నట్లు తేలింది. దీంతో ఈ ఉత్పత్తి ఆరోగ్యానికి సురక్షితం కాదని అధికారులు వర్గీకరించారు. అయితే, అధికారుల నిర్ణయంపై సదరు కంపెనీ అప్పీల్ చేయడంతో మరోసారి పరీక్షలు నిర్వహించగా, అప్పుడు కూడా ఫలితాల్లో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో ఈ ఉత్పత్తి ప్రమాదకరమైనదేనని ఎఫ్ఎస్ఎస్ఏఐ పునరుద్ఘాటించింది. మరో కేసులో, ఆక్వాగ్రి ప్రాసెసింగ్ సంస్థ నుంచి సేకరించిన 'క్యారెజీనన్ (ఎర్రసముద్రం నుంచి సేకరించిన సీవీడ్ ఉత్పత్తి)' నమూనాలో అనుమతించిన స్థాయి కంటే ఎక్కువగా కాడ్మియం ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ కంపెనీ కూడా అప్పీల్ చేయగా, రిఫరల్ ల్యాబొరేటరీలో జరిపిన రీ–టెస్టింగ్‌లోనూ సదరు ఉత్పత్తి సురక్షితం కాదని తేలింది. ఈ రెండు ఉత్పత్తులు ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ రీకాల్ ప్రొసీజర్) రెగ్యులేషన్స్, 2017 ప్రకారం, ఈ ఉత్పత్తులను మార్కెట్ నుంచి తక్షణమే ఉపసంహరించుకోవాలని సంబంధిత కంపెనీలను ఆదేశించింది.

## ఎల్ఓసీ వద్ద ఉద్రిక్తతలు.. ఫేక్ న్యూస్‌ను ఖండించిన ఇండియన్ ఆర్మీ

- **ఎల్ఓసీ వద్ద ఉగ్ర కార్యకలాపాలు పెరిగాయన్న వార్తలను ఖండించిన ఆర్మీ**
- **కుప్వారా, బారాముల్లాలో ఇళ్లు ఖాళీ చేయిస్తున్నారన్నది తప్పుడు ప్రచారం**
- **సోషల్ మీడియాలో పాకిస్థాన్ ఆధారిత ఖాతా దుష్ప్రచారం చేస్తోందని వెల్లడి**
- **సైన్యం మోహరింపు పెరిగిందన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టీకరణ**
- **సమాచారాన్ని నిర్ధారించుకున్నాకే షేర్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి**

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) సమీపంలో ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగాయని, అక్కడి ప్రజలను ఇళ్లు ఖాళీ చేయమని సైన్యం ఆదేశించిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని భారత సైన్యం తీవ్రంగా ఖండించింది. ఇదంతా నిరాధారమైన, తప్పుడు ప్రచారమని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇండియన్ ఆర్మీ అధికారిక ఫ్యాక్ట్–చెక్ విభాగం నేడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేసింది. ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా జిల్లాల్లోని ప్రధాన సైనిక స్థావరాల సమీపంలో నివసించే వారిని ఇళ్లు ఖాళీ చేయాల్సిందిగా ఆర్మీ కోరినట్టుగా కొన్ని నివేదికలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ వార్తలకు, నియంత్రణ రేఖ వద్ద ఉగ్రవాదుల కదలికలు పెరిగాయనడానికి సంబంధం ఉందంటూ `@KashmirIntel_` అనే ఎక్స్ ఖాతా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని ఆర్మీ తెలిపింది. ఈ ఖాతా పాకిస్థాన్ ఆధారిత ప్రచార ఖాతా అని, ప్రజలను తప్పుదోవ పట్టించడమే దీని లక్ష్యమని పేర్కొంది. "నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగాయనడం, అసాధారణ స్థాయిలో సైన్యం మోహరింపు జరుగుతోందనడం పూర్తిగా అవాస్తవం" అని ఆర్మీ అధికారులు స్పష్టం



చేశారు. ఈ ప్రచార ఖాతా ఐరోపా కేంద్రంగా పనిచేస్తూ, కశ్మీర్‌లోని పరిస్థితులపై తప్పుడు కథనాలను సృష్టించడానికి ప్రయత్నిస్తోందని వివరించారు. గతంలోనూ పలుమార్లు ఈ ఖాతా నుంచి ఇలాంటి నకిలీ వార్తలు వ్యాప్తి అయ్యాయని గుర్తుచేశారు. నిర్ధారణ లేని ఉగ్రవాద వాదనలు, ఆధారాల్లేని సైనిక మోహరింపు కథనాలు, ఊహాజనిత సంబంధాలను కలిపి తప్పుడు సమాచారాన్ని సృష్టిస్తున్నారని ఆర్మీ తన పోస్టులో పేర్కొంది. "ఏదైనా సమాచారాన్ని ఇతరులకు చేరవేసే ముందు దానిని ధ్రువీకరించుకోవాలి" అని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఇటువంటి వదంతులను నమ్మవద్దని, వాటిని వ్యాప్తి చేయవద్దని సైన్యం ప్రజలను కోరింది.

# డాక్టరేట్ పట్టా సీఎంఆర్ -ఇంజనీరింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మమత కుమారి

- ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల
- ఉస్మానియా వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ కుమార్





**మేడ్చల్ సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న మమతా కుమారికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియం లో జరిగిన 85వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమెకు భారత్ బయోటెక్ వ్యవస్థాపక చైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ కృష్ణ ఎల్ల డాక్టరేట్ ను ప్రధానం చేశారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, ప్రొఫెసర్ రమా పర్యావేక్షణలో"ప్రాబ్లమ్స్ ఆఫ్ డైనమిక్ బిహేవియర్ ఇన్ మైక్రో పోలార్ విస్కోలాస్టిక్ మీడియా"మీద రీసెర్చ్ పూర్తి చేసి తీసేసి సమర్పించి పూర్తి చేసినందుకు గాను యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ ఇవ్వడం జరిగింది.అంతకుముందు ఈ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల పాల్గొని ప్రారంభోపన్యాసం చేయడం జరిగింది.ఆయనతోపాటు యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ కుమార్ మొగులురం,రిజిస్టర్ నరేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.మమత కుమారికి డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు అభినందించి ఆనందం వ్యక్తం చేశారు.

# చంద్రశేఖర్ రాథోడ్‌కు ఘన స్వాగతం

- ఏన్కూరు లో శాలువాతో సత్కరించిన అభిమానులు



**ఏన్కూరు, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** 'గ్యాంగ్‌స్టర్' చిత్ర దర్శకుడు, హీరో మరియు నంది (గద్దర్) అవార్డు గ్రహీత చంద్రశేఖర్ రాథోడ్‌కు శనివారం ఏన్కూరు మండల కేంద్రంలో అభిమానులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఏన్కూరు చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు, అభిమానులు శాలువాలు కప్పి, పూలదండలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేడ ధర్మారావు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ, రాబోయే రోజుల్లో సినీ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ నాయకులు సామెలు, నరసింహ, భావుసింగ్, గోపికృష్ణ, రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.30వేల పుస్తకాల వితరణ.



**ఏన్కూరు, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఏన్కూరు గురుకుల పాఠ శాల కు చెందిన1991–92 పదో తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థి తిరునగరి అనిల్ శనివారం రూ 30 వేల విలువైన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి వితరణగా అందజేశారు. ఐఐటి, జె ఈ ఈ మెయిన్స్ పుస్తకాలతో పాటు జనరల్ నాలెడ్జి, కథల పుస్తకాలను అందజేశారు. గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను అందజేసిన పూర్వ విద్యార్థి అనిల్ ను పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు, ఏటీపీ శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయురాలు ఎం లక్షి ఉపాధ్యాయులు చైతన్య, కుటుంబ రావు, శివకుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల నిర్వాహకులకు సూచనలు





**షాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** షాబాద్ ఎమ్మెస్ గార్డెన్‌లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. స్టేషన్ హెడ్ ఆఫీసర్ లక్ష్మి రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వినాయక మండపాల ఏర్పాట్లు, ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,మండపాల వద్ద భద్రతా చర్యలు పాటించడంతో పాటు విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ ఏర్పాట్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాల వద్ద క్రమశిక్షణ పాటించాలని సూచించారు.అలాగే శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ సంబంధిత నిబంధనలను పాటించాలని, ఉత్సవాల సమయంలో నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా కూడా భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సెలు చెన్నారెడ్డి ,విజయ్ కుమార్, ఫైర్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వర రావు ,రెవెన్యూశాఖ గిర్దావర్ ఖాజా ,వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయాలను కొనసాగిద్దాం.

- ఏన్కూర్ సీఐటీయూ కార్యాలయంలో నివాళులు





**ఏన్కూర్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ** సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏచూరి ప్రజాపోరాటాలకు ఊపిరిపోశారని, ఆయన చూపిన బాటలోనే పయనిస్తూ ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బానోతు బాలాజీ, జోగయ్య, రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ భూక్యా లక్ష్మా, సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు, నాయకులు ఇటికాల లెనిన్, పి నాగార్జున నరసింహారావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు వాన.. రైతుల ముఖాల్లో ఆనందం

- పంటలకు ఊరట.. వ్యవసాయ పనులకు ఊపందుకునే అవకాశం



**ఇల్లందు, సెప్టెంబర్ 12 , నేటి శుభోదయ :** టేకులపల్లి: ఎట్టకేలకు కురిసిన వర్షంతో టేకులపల్లి మండలంలోని రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. కొంతకాలంగా వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు తాజా వర్షం ఎంతో ఊరటనిచ్చింది. వర్షాభావ పరిస్థితులతో ఎండిపోతున్న పంటలకు ఈ వర్షం ప్రాణం పోసినట్టయింది.వర్షం లేక నేలలో తేమ తగ్గిపోవడంతో పంటల ఎదుగుదలపై ఆందోళన చెందిన రైతులకు తాజా వర్షం ఆశలు నింపింది. పొలాల్లో తేమ పెరగడంతో సాగు పనులకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికే విత్తనాలు వేసిన పొలాల్లో పంటలకు ఈ వర్షం ఉపయోగకరంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.ముఖ్యంగా పత్తి, మిరప, మొక్కజొన్న తదితర పంటలకు ఈ వర్షం ప్రయోజనం చేకూర్చనుంది. వర్షం మరికొంత కొనసాగితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు చెరువులు, కుంటల్లోకి నీరు చేరి రానున్న రోజుల్లో సాగునీటి సమస్య కొంతమేర తగ్గుతుందని రైతులు ఆశిస్తున్నారు.ఎండలతో వాడిపోయిన పంట పొలాలు వర్షంతో తడిసి పచ్చదనం సంతరించుకోవడంతో గ్రామాల్లో వ్యవసాయ వాతావరణం నెలకొంది. దీంతో రైతులు వ్యవసాయ పనులను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. సకాలంలో కురిసిన వర్షం తమకు ఎంతో ఊరటనిచ్చిందని, ఇలాంటి వర్షాలు మరికొన్ని కురిస్తే పంటలు చేతికందే అవకాశం ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రజక సంఘం అధ్యక్షుడు గోరుకంటి నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ నలభై ఒకటవ వర్ధంతి



**ఘట్కేసర్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ లో రజక సంఘం అధ్యక్షుడు గోరుకంటి నరేందర్ ఆధ్వర్యంలో వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధురాలు చిట్యాల ఐలమ్మ నలభై ఒకటవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పీర్జాదిగూడ లోని మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వృత్తి సంఘాల నాయకులు సౌడారం సుభద్ర , జ్యోతి ఉపేందర్, రవి లు ముఖ్య అతిథులుగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి కొరకు జరిగిన పోరాటంలో తన తెగువను చూపిన నిప్పు కనిక చిట్యాల చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలనీ, చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంకుబండ్ పై ప్రతిష్టించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రాణించాలని పీర్జాదిగూడ అధ్యక్షులు గోరుకంటి నరేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరుకంటి కృష్ణ, సురేందర్, చిత్తారి బిక్షపతి, మొగిలి భిక్షం, రాములు, జంగయ్య, కుమార్, రవి, ఉపేందర్, జంగమ్మ, విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**నేరేడ్ మెట్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గం డివిజన్ 185 వినాయక్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పపరశురామ్ రెడ్డి సూచనలతో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ ఫరీద్, అబ్దుల్ కరీం, అంజయ్య, ఎం.ఆర్. శ్రీను, బాలకృష్ణ గుప్తా, ప్రభాకర్‌రెడ్డి, ఉమేష్, వెంకటేష్, యూ.సాయి, పేపర్ శ్రీను, శ్రీనివాస్‌గౌడ్, లావణ్య, విజయతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎర్రం లింగం



**నిజామాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నందిపేట్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎర్రం లింగం నియమితులయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూమన్న యాదవ్ హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందజేశారు.గ్రామాభివృద్ధి,సర్పంచుల సంక్షేమం కోసం క్రమశిక్షణతో పనిచేయాలని,సంఘం నియమ నిబంధనలకు లోబడి బాధ్యతలు నిర్వర్తించాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫోరమ్ అధ్యక్షుడు సాయరెడ్డి వున్నారు.ఈ నియామకంపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.సర్పంచుల సమస్యల పరిష్కారానికి,గ్రామ పంచాయితీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎర్రం లింగం తెలిపారు.

## కరెంటు మిషన్ పొరపాటున తగిలి యువకుడి దుర్మరణం

- వినాయక మండపం నిర్మాణంలో విషాదం..



**తలకొండపల్లి, సెప్టెంబర్ 12 , నేటి శుభోదయ :** వినాయక చవితి ఉత్సవాల కోసం మండపం నిర్మిస్తుండగా జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. తలకొండపల్లి సిఐ జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ విషాద ఘటన తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామ ంలోని వినాయక మండపం వద్ద నిర్మాణ పనుల్లో కూరాకుల రాఘవేందర్ (రాకేష్) (23) హనుమాన్ దేవాలయం వద్ద వినాయక మండపం కోసం తన అన్న ఆంజనేయులు, బాబాయ్ లక్ష్మయ్య, మామ మల్లేష్ కలిసి మండపం పైకెక్కి కట్టెలను కట్ చేస్తుండగా కరెంటు మిషన్ ప్రమాదవశాత్తు జారి కుడి చెయ్యి మోచేతి వద్ద తీవ్ర రక్త గాయమై బ్యాలెన్స్ తప్పి కింద పడిపోయాడు అదే సమయంలో కట్టర్ మిషన్ అతని చేతి మీద ఛాతి మీద పడి బలంగా తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడికక్కడే మృతి చెందడు,కుటుంబ సభ్యులు తెలిపారు.రాకేష్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. ప్రస్తుతం రాకేష్ కూడా మృతి చెందడంతో తల్లి సావిత్రి, అన్న ఆంజనేయులు, అక్క అఖిల తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పేద కుటుంబానికి చెందిన రాకేష్ చిన్న వయసులోనే మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.సమాచారం తెలుసుకున్న గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.రాకేష్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుని తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం:మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్




**మల్కాజిగిరి, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని గౌతమ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకుని శనివారం సాయినగర్‌లోని తన కార్యాలయంలో భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగంతో నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. పండుగను భక్తి శ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ్‌నగర్, దయానంద్‌నగర్, ఏకలవ్యనగర్, గౌతమ్‌నగర్, మల్లికార్జున్‌నగర్, హనుమాన్‌పేట్ కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు బైరూ అనిల్‌కుమార్, నాగేష్‌గౌడ్, మర్రి శ్రీనివాస్, శంకర్, చిట్టీబాబు, లక్ష్మణయ◌ాదవ్, విజయ్, గణేష్‌నాయక్, సుధాకర్, లక్ష్మణ్‌చారి, హబీబ్, విఘ్నేష్, హనుమాన్ గణేశ్వర్, భూమయ్యతో పాటు మహిళా నాయకురాళ్లు సుమతి, విజయలక్షి , సరిత, లక్షి , మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లిలో వినాయక ఉత్సవాలకు పల్లె బ్రదర్స్ భారీ విరాళం

- రూ.2.50 లక్షల చందా అందించిన పల్లె బాలేశ్వర్




**కేశంపేట, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు పల్లె బ్రదర్స్ అండగా నిలిచారు. గ్రామంలోని వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, యువకులను ప్రోత్సహిస్తూ పల్లె బ్రదర్స్‌లో ఒకరైన పల్లె బాలేశ్వర్ రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) చందా రూపంలో అందించారు. గ్రామంలోని ప్రతి వినాయక మండప నిర్వాహకులకు, యువకులకు ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పల్లె బాలేశ్వర్ మాట్లాడుతూ,, వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు. యువత ఐకమత్యంతో ముందుకు సాగుతూ ఉత్సవాల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. హిందూ ధర్మం, ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా నిర్వాహకులు, యువకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.పల్లె బాలేశ్వర్ అందించిన భారీ విరాళం పట్ల వినాయక మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్సవాలకు అందించిన సహకారానికి పల్లె బ్రదర్స్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పామ్ విజేందర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ శివకుమార్, సూరం శేఖర్, బుర్రి మల్లేష్ గౌడ్, వార్డు సభ్యుడు బండ మల్లేష్ యాదవ్‌తో పాటు వివిధ యువజన సంఘాల నాయకులు, మండపాల నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

## 22ఏ పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

- ప్రజల కన్నీళ్లు తుడిచి.. భూసమస్యలు పరిష్కరించాలి: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



**నేరేడ్ మెట్,సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** 22ఏ జాబితా పేరుతో ప్రజల భూములను నిషేధిత జాబితాలో చేర్చి వారి ఆస్తులపై అనిశ్చితి సృష్టించవద్దని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కాకుండా వారి భూసమస్యలను సానుభూతితో పరిష్కరించి, వారి కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో భూసమస్యలపై ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మల్కాజిగిరి నియోజకవర్గంలో సుమారు 30 వేల ఇళ్లను 22ఏ జాబితాలో చేర్చారని, దీంతో వేలాది కుటుంబాలు తమ ఆస్తుల భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. 22ఏ సమస్య పరిష్కారం కోసం మంత్రులు, అధికారులను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ''తొక్కుకుంటూ వచ్చా'' అని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అయితే ప్రజలను మాత్రం తొక్కొద్దని కోరారు.

**వేలాది కుటుంబాలకు ఇబ్బందులు**

యాప్రాల్ జూపల్లి హోమ్స్‌లో సుమారు 300 మంది ఎండోమెంట్ ఆస్తులను వేలం ద్వారా కొనుగోలు చేసినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యంతో వాటిని 22ఏ జాబితాలో చేర్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. హెచ్ఎండీఏ అనుమతితో ఉన్న హరిప్రియ కాలనీని కూడా 22ఏ జాబితాలో చేర్చారని, అందులో కొంత భాగం చెరువు స్థలంగా ఉందనే కారణంతో మొత్తం కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు.సీతారాంనగర్‌లో సుమారు నాలుగు ఎకరాల్లో ఉన్న 300 ఇళ్లను పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సంబంధించిన భూములుగా పేర్కొంటూ 22ఏలో చేర్చారని తెలిపారు. సీతారాంనగర్ 1966లోనే వెంచర్‌గా ఏర్పడిందని, పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం 1976లో అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు. దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రాంతాలను 22ఏ పరిధిలోకి తీసుకురావడం వల్ల విశ్రాంత ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**ప్రభుత్వ భూములను కాపాడాలి**

మచ్చబొల్లారం ప్రాంతంలోని తోళ్ల పరిశ్రమకు సంబంధించిన సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రంథాలయం, ఉప రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరినా, భూములు కోర్టు వివాదాల్లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను సద్వినియోగం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అల్వాల్ గ్రామకంఠంలోని 11 గుంటల స్థలంలో అగ్నిమాపక కేంద్రం మంజూరైనప్పటికీ, ప్రైవేటు వ్యక్తులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రజల భద్రతకు కీలకమైన అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి ఉన్న న్యాయపరమైన అడ్డంకులను తొలగించి పనులు ప్రారంభించాలని కోరారు.అల్వాల్‌లోని సర్వే నంబర్లు 582, 583లో ఉన్న పట్టణ భూగరిష్ఠ పరిమితి భూములు, పార్కు స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 58, 59 జీవోల ద్వారా పేదలకు పట్టాలు అందించి భరోసా కల్పించామని గుర్తుచేసిన ఎమ్మెల్యే.. ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రజల ఆస్తులకు భద్రత కల్పించి భూసమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, జూపల్లి కృష్ణారావు, కేపీ వివేకానందగౌడ్, బండారి లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా గణపతి ఉత్సవాలు..

- ధన్పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండో రోజు మండపాలకు సహకారం..



**నిజామాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఇందూరు సాంప్రదాయబద్ధంగా గణపతి ఉత్సవాలు నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.శ్రీ ధన్ పాల్ లక్ష్మి బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండో రోజు శనివారం కార్యాలయంలో వినాయక ఉత్సవ నిర్వాహకులకు చెందాలను రాశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం తమ ట్రస్టు ద్వారా సహకారం అందిస్తామని గత సంవత్సరం 725 మండపాలకు అందించినట్లు పేర్కొన్నారు.భగవంతుడి ఆశీర్వాదంతో ఈ ఏడాది కూడా సుమారు 800 మండపాలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు.వినాయకుడు కేవలం ఒక పండుగకు సంబంధించిన దేవుడు కాదని సంస్కృతి సనాతన ధర్మం ఐక్యతకు ప్రతీక అని చెప్పారు.వినాయకుడిని పూజిస్తే విఘ్నాలు తొలగి శుభాలు జరుగుతాయన్నారు.ప్రతి ఒక్కరు తమ మండపాల ముందు బాలగంగాధర్ తిలక్ చిత్రపటాన్ని ఉంచాలని సూచించారు.ఉత్సవాలతో అందరూ ఒకచోట చేరి సామూహిక ఐక్యతను పెంపొందించుకొనే అవకాశం ఉంటుందన్నారు.ఆదివారం సాయంత్రం 5 గంటలకు కిసాన్ షాపింగ్ మాల్ వద్ద మట్టి వినాయకుల పంపిణీ ఉంటుందన్నారు.కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు తొలగించాలి: సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి



**కేశంపేట, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 216లో ప్రభుత్వ భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని గ్రామ సర్పంచ్ బీస కవిత కరుణాకర్‌రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం, 2026 సెప్టెంబర్ 12న ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలకు సర్పంచ్ ప్రోత్సాహం ఉందంటూ కొందరు టీఆర్ఎస్ నాయకులు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల్లో అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపించారు. 2025 ఏప్రిల్ 8న సర్వే నంబర్ 216లోని అక్రమ నిర్మాణాలను తొలగించాలని పోగుల నర్సింలుతో పాటు పలువురు అప్పటి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారని తెలిపారు. దీనిపై అధికారులు నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి మూడు రోజుల్లో ఖాళీ చేయాలని ఆదేశించినా ఇప్పటివరకు నిర్మాణాలు తొలగించలేదన్నారు.అక్కడ బెల్ట్‌షాప్‌తో పాటు పాఠశాల పరిసరాల్లో మద్యం, మాంసం వ్యాపారాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని, సాగులో ఉన్న భూమిని కూడా రక్షించి చుట్టూ రాతి కడ్డీలు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం ఆ భూమిని గ్రామపంచాయతీకి అప్పగించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఉత్యావత్ రవినాయక్, వార్డు సభ్యులు పోగుల నరేష్, నర్సింలు, నాగిళ్ల ప్రేమలత, కందెన సంతోష్, నాయకులు చిట్టిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుత్తి శేఖర్, శంభుల శేఖర్, పెద్దపల్లి నర్సింహారెడ్డి, కందెన శివయ్య, నాగిళ్ల యాదయ్య, కందెన యాదయ్య, అంతారం రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన 6 వారాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ 1784 కేసులు నమోదు

- రూ : 1 కోటి 45,20,000/- జరిమానా
- 124 మందికి వారం రోజులు జైలు శిక్ష విధించిన సంబంధిత కోర్టులు పోలీస్ కమిషనర్ వెల్లడి



**నిజామాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 6 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 1784 మంది పట్టు బడగా వారిని నిజామాబాదు,బోధన్,అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 124 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ 1 కోటి 45,20,000/- జరిమానా విధించనైనది.కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తములో త్రాగి వాహనములు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరుగుచున్నది.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ లలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది.ఇందులో భాగముగా తేది:02-08-2026 నుండి తేది:12-09-2026 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 1784 కేసుల నమోదు చేయడం జరిగింది. నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కింది గమనికలు తెలియజేయడం జరిగింది

.1) ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు

2) వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరు.

3) డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడును

4) మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదు.

5) మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్,వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును,అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు.

6) ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడును

7) మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడును అని తెలిపారు.

## మణుగూరులో ఉచిత మట్టి గణపతుల పంపిణీ

- పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా శ్రీమొల్ల స్వచ్ఛంద సేవ సంస్థ



**పినపాక, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వినాయక చవితి సందర్భంగా పినపాక నియోజకవర్గం మణుగూరు పూల మార్కెట్లోని శ్రీదేవి మెడికల్ షాప్ వద్ద మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ (రిజి. నెం. 151/2022) ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. సెప్టెంబర్ 13 ఆదివారం సాయంత్రం నుంచి సెప్టెంబర్ 14 సోమవారం ఉదయం వరకు ఈ విగ్రహాలను భక్తులకు అందజేస్తారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన రంగుల విగ్రహాల వల్ల జలాశయాలు కలుషితమై మానవ ఆరోగ్యానికి, జలచరాలకు ముప్పు వాటిల్లుతోందని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని సంస్థ ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ రావు, అధ్యక్షుడు దండా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఉప్పాడి అనిత, ఉపాధ్యక్షురాలు తమ్మిశెట్టి రమాదేవి, కోశాధికారి రాయపరెడ్డి సత్యనారాయణ సమన్వయంతో నిర్వహిస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మట్టి గణపతుల పంపిణీ...బి. రాజేందర్



**మేడ్చల్ కలెక్టరేట్ , సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయ పర్యావరణ ఇంజనీర్ బి. రాజేందర్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది సమన్వయంతో వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, మట్టి గణపతి విగ్రహాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.జీడిమెట్ల పారిశ్రామిక సంఘం భవనం, బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రి సమీపం, కూకట్‌పల్లి మెట్రో రైలు నిలయం సమీపం, కుత్బుల్లాపూర్ సుభాష్‌నగర్‌లోని బోధి సత్వ పాఠశాల, కొంపల్లి, ఆనంద్‌బాగ్, రాంపల్లి, నాగారం ప్రాంతాల్లో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగుల వినియోగం వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. సహజ మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు.మట్టి గణపతి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో పాటు పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయని తెలిపారు. భక్తులు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ సూచించారు. శామీర్‌పేట్ పెద్ద చెరువులో నిమజ్జన ఏర్పాట్లను శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్, కీసర డిప్యూటీ కమిషనర్ రామలింగం, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జన వేదిక, పరిసర ప్రాంతాలను పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.నిమజ్జనం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రతను పటిష్టం చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, బారికేడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సహాయక బృందాలు, సంబంధిత శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖతో పాటు అన్ని విభాగాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటిస్తూ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.ఇతర చెరువుల పరిశీలనశామీర్‌పేట్ పెద్ద చెరువుతో పాటు దేవరయాంజాల్, పోతాయిపల్లి చెరువులను కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో డీఈ మాధవచారి, ఏఈ నీరీషారెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాతో నేరాలకు కళ్లెం

- **వినాయక నిమజ్జన వేళ కృత్రిమ మేధతో పటిష్ఠ పర్యవేక్షణ**
- **తక్కువ సమయంలోనే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి.. తక్షణ స్పందనమల్కాజిగిరి పోలీసు కమిషనర్ బి. సుమతి**



**నేరేడ్ మెట్,మల్కాజిగిరి, సెప్టెంబరు 12, నేటి శుభోదయ :** వినాయక నిమజ్జన ఉత్సవాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో తొలిసారిగా కృత్రిమ మేధ ఆధారిత డ్రోన్ నిఘాను విస్తృతంగా వినియోగించనున్నట్లు పోలీసు కమిషనర్ బి. సుమతి తెలిపారు. నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ వివరాలు వెల్లడించారు.వినాయక విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో భారీగా భక్తులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున జనసమ్మర్దం, ట్రాఫిక్ రద్దీ, సమస్యాత్మక ప్రాంతాలు, అనుమానాస్పద కదలికలను గగనతలం నుంచి నిరంతరం పర్యవేక్షించేందుకు డ్రోన్ సేవలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ నిఘా వ్యవస్థకు అదనంగా ఈ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం వల్ల పోలీసులకు మరింత వేగంగా సమాచారం చేరుతుందని చెప్పారు.

**కదలికలపై నిరంతర నిఘా**

కృత్రిమ మేధ సాంకేతికతతో కూడిన డ్రోన్లు ఉత్సవాల సమయంలో కీలక ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పోలీసు నియంత్రణ కేంద్రాలకు చేరవేస్తాయని కమిషనర్ వివరించారు. భారీగా జనసమూహం ఏర్పడటం, ఊరేగింపుల మార్గాల్లో రద్దీ పెరగడం, ట్రాఫిక్ నిలిచిపోవడం వంటి పరిస్థితులను ముందుగానే గుర్తించి సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసే అవకాశం ఉంటుందన్నారు.ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్నా సంఘటన స్థలాన్ని వేగంగా గుర్తించి, అక్కడికి అవసరమైన పోలీసు బలగాలను తక్షణమే తరలించేందుకు డ్రోన్ నిఘా దోహదపడుతుందని తెలిపారు. దీంతో స్పందించే సమయం తగ్గి, సమస్యను ప్రారంభ దశలోనే అదుపులోకి తీసుకురావచ్చన్నారు.

**ఊరేగింపులపై ప్రత్యేక దృష్టి**

వినాయక మండపాల నుంచి ప్రారంభమయ్యే ఊరేగింపులు, ప్రధాన రహదారులు, నిమజ్జన ప్రాంతాలు, వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతా లోపాలు, జనసమ్మర్దం వంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలకు డ్రోన్ చిత్రాలను వినియోగిస్తామని చెప్పారు.మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో సుమారు ఐదు వేల నిఘా కెమెరాలతో పాటు డ్రోన్ పర్యవేక్షణను సమన్వయం చేసి ఉత్సవాల భద్రతను పటిష్ఠం చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. నియంత్రణ కేంద్రాల ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రాంతాలకు సిబ్బందిని మళ్లిస్తామన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల భద్రతకు వినియోగించడమే లక్ష్యమని, గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని బి. సుమతి తెలిపారు. భక్తులు, ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించి క్రమశిక్షణతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ కు ఘన సన్మానం



**మంథని, సెప్టెంబర్ -12, నేటి శుభోదయ :** హైదరాబాద్‌లోని రాజమౌల లో గల పద్మశాలి భవన్‌లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం, అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా ఎన్నికైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన వొడ్నాల శ్రీనివాస్ను పద్మశాలి సంఘం నాయకులు, కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి సంఘం ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్న నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరభద్ర అనిల్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్ గూడెం వెంకటరమణ, ఎల్. రమణ, గుండు సుధారాణి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ వలస నీలయ్య, మాజీ సర్పంచ్ మేముని వెంకటటేస్వామి, సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ సర్పంచ్ రామ్ రామ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై వొడ్నాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన పద్మశాలి సంఘం నాయకులకు, కార్యక్రమంలో పాల్గొన్న కుల బాంధవులకు వొడ్నాల శ్రీనివాస్ కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.. మంత్రాల నేపథ్యమే కారణమా..?..ఛాతిపై కత్తిపోటు ఆనవాళ్లు



**పినపాక, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామ శివారులో శనివారం ఉదయం ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. మృతుడి ఛాతిపై కత్తితో దాడి చేసినట్లు ఆనవాళ్లు కనిపించడంతో హత్య జరిగి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని సుద్దరేవు గ్రామానికి చెందిన పూణేం రామ్ నారాయణ (50) మర్కోడు జల్లేరు వాగు ఒడ్డున మృతదేహంగా కనిపించాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం.. రామ్ నారాయణ వలస గుత్తి కోయ తెగకు చెందిన వ్యక్తి. సుమారు నాలుగేళ్ల క్రితం సుద్దరేవు గ్రామానికి వచ్చి అక్కడే నివసిస్తున్నాడు. భూతాలు పట్టినవారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మంత్రాలు, నాటు మందులతో పూజలు నిర్వహించి నయం చేస్తాడనే ప్రచారం గ్రామంలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో మృతికి మంత్రాల నేపథ్యం ఏమైనా ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మృతుడి ఛాతిపై కత్తితో దాడి చేసినట్లు ప్రాథమికంగా ఆనవాళ్లు కనిపిస్తున్నాయని స్థానిక ఎస్సై సోమేశ్వర్ తెలిపారు. హత్య జరిగి ఉండవచ్చనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం మృతికి అసలు కారణం, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఎస్సై తెలిపారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ముస్లిం సంతుష్టీకరణ కోసమే రేవంత్ ప్రభుత్వం.

- **సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదు**
- **బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**



**నిజామాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ....తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోనూ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల కోసమే సెప్టెంబర్ 17 వేడుకలను నిర్వహించకుండా చేస్తోందని,సీఎం రేవంత్ రెడ్డి 'రేవంత్ ఉద్దీన్'లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.రజాకార్ల హయాంలో సాగిన బలవంతపు మతమార్పిడులు,రామ్‌జీ గోండ్ సహా వెయ్యి మందిని ఉరితీసిన నిర్మల్ ఉదంతం,వల్లాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన పది మంది బడిపిల్లల హత్య,గుండ్రంపల్లి బావిలో 200 మందిని ఊచకోత కోసిన అకృత్యాలను ఆయన గుర్తుచేశారు.కొమురం భీమ్,దొడ్డి కొమరయ్య వంటి వీరుల త్యాగాలతో పాటు సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ సంకల్పం,'ఆపరేషన్ పోలో' సైనిక చర్యల ఫలితంగానే తెలంగాణ విముక్తి సాధించి భారతదేశంలో విలీనమైందన్నారు.రజాకార్లు,ఎంఐఎం,కాంగ్రెస్,బీఆర్ఎస్ అనే దుష్ట చతుష్టయం,కుటుంబ పాలన నుంచి తెలంగాణకు పూర్తి విమోచన లభించాలని పేర్కొన్నారు.సెప్టెంబర్ 17ను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరపాలని,హైదరాబాద్ నడిబొడ్డున సర్దార్ పటేల్ భారీ విగ్రహం,ప్రపంచస్థాయి మ్యూజియం ఏర్పాటు చేయాలని,ప్రతి జిల్లాలో అమరుల స్మారక కేంద్రాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.భైరాన్‌పల్లి,పరకాల వంటి పోరాట గ్రామాల్లో స్మారక స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు,ఈ చరిత్రను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చాలని,విమోచన పోరాట ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ రూపొందించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మీనారాయణ,ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్,న్యాలం రాజు,పద్మరెడ్డి,బొబ్బిలి వేణు గోపాల్,పోతుల పురుషోత్తం,జగన్ రెడ్డి,ఆనంద్,శంకర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేశ ఉత్సవాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

- **మన గణేశ్ – మన భద్రత' నినాదంతో బందోబస్తు**
- **15 వేలకుపైగా విగ్రహాల ఏర్పాటుకు అంచనా.. 5,749 మంది పోలీసులతో భద్రతమల్కాజిగిరి పోలీసు కమిషనర్ బి. సుమతి**





**మల్కాజిగిరి, సెప్టెంబరు 12, నేటి శుభోదయ :** గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పటిష్ఠ భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పోలీసు కమిషనర్ బి. సుమతి తెలిపారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'గణేశ్ సురక్షా సంకల్ప్–2026.. మన గణేశ్–మన భద్రత' నినాదంతో ఉత్సవాలను సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

**15 వేలకుపైగా విగ్రహాలు**

సెప్టెంబరు 14 నుంచి 25 వరకు జరిగే గణేశ్ ఉత్సవాలకు కమిషనరేట్ పరిధిలో ఈసారి 15 వేలకుపైగా విగ్రహాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే సుమారు 10 శాతం పెరుగుదల ఉంటుందని అంచనా వేస్తున్నామన్నారు. ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు భక్తి, క్రమశిక్షణ, బాధ్యతతో పాటు మతసామరస్యాన్ని పాటిస్తూ వేడుకలను నిర్వహించాలని కోరారు.

**5,749 మంది పోలీసులతో బందోబస్తు**

ఉత్సవాల సందర్భంగా కమిషనరేట్ పరిధిలో అన్ని స్థాయిలకు చెందిన 5,749 మందికి పైగా పోలీసు సిబ్బందిని బందోబస్తుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. కమిషనరేట్ నుంచి 15 మంది ఉప పోలీసు కమిషనర్లు, 10 మంది అదనపు ఉప పోలీసు కమిషనర్లు, 20 మంది సహాయ పోలీసు కమిషనర్లు, 120 మంది ఇన్‌స్పెక్టర్లు, 350 మంది ఎస్ఐలను విధుల్లో నియమిస్తున్నట్లు వివరించారు. ఇతర జిల్లాలు, ప్రత్యేక విభాగాల నుంచి కూడా అదనపు పోలీసు సిబ్బందిని రప్పించినట్లు తెలిపారు. నాలుగు తెలంగాణ ప్రత్యేక పోలీసు దళాల బృందాలను సైతం సున్నిత ప్రాంతాల్లో మోహరిస్తున్నట్లు చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు సుమారు 1,200 మంది సిబ్బందిని వినియోగించనున్నట్లు తెలిపారు. ఉప్పల్ చౌరస్తా, ఎల్‌బీనగర్ చౌరస్తా, హబ్సిగూడ, రాంపల్లి, కుషాయిగూడ, ఈసీఐఎల్ చౌరస్తా, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, ప్యారడైజ్, ప్యాట్నీ, మారేడ్‌పల్లి, సీటీఓ, రసూల్‌పుర, వైఎంసీఏ, తిరుమలగిరి తదితర ప్రాంతాలను కీలక ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**27 ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లు**

కమిషనరేట్ పరిధిలో సుమారు 27 నిమజ్జన ప్రాంతాలను గుర్తించినట్లు కమిషనర్ తెలిపారు. చెరువులు, చిన్న చెరువులు, తవ్విన నీటి గుంతలు, తాత్కాలిక నీటి తొట్టెలను నిమజ్జనానికి సిద్ధం చేస్తున్నామన్నారు. శామీర్‌పేట్ చెరువు, సరోర్‌నగర్ చెరువు, రాంపల్లి చెరువు, ఉప్పల్ చిన్న చెరువు, ఈదులాబాద్ చెరువు, సఫిల్‌గూడ చిన్న చెరువు తదితర ప్రాంతాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.గతేడాది సుమారు 25 వేల విగ్రహాల నిమజ్జనం జరిగిందని, ఈసారి కూడా దాదాపు 25 వేల విగ్రహాల నిమజ్జనం జరిగే అవకాశం ఉందన్నారు. ప్యాట్నీ, బేగంపేట, వైఎంసీఏ ప్రాంతాల నుంచి సుమారు 9 వేల విగ్రహాలు హైదరాబాద్ నగర పరిధిలోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున నగర పోలీసులతో సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**ఐదు వేల కెమెరాలతో నిఘా**

ముఖ్యమైన ప్రాంతాల్లో సుమారు 5 వేల నిఘా కెమెరాలను వినియోగించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. పెద్ద విగ్రహాల మండపాల వద్ద నిర్వాహకులు కూడా నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కృత్రిమ మేధ ఆధారిత డ్రోన్ల ద్వారా ఉత్సవాలు, ఊరేగింపులు, జనసమ్మర్దం, ట్రాఫిక్ రద్దీ, సమస్యాత్మక ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే పోలీసు బలగాలను తరలించేందుకు ఈ నిఘా వ్యవస్థ ఉపయోగపడుతుందని చెప్పారు.

**2,200 మంది సహచరులు**

ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించేందుకు 'మీ సురక్ష సహచరి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 2,200 మంది సహచరులు పోలీసులతో కలిసి పనిచేస్తారని, 552 గణేశ్ మండపాల వద్ద భద్రతా అవగాహన కార్యక్రమాలు చేపడతారని వివరించారు.

**నిర్వాహకులు సహకరించాలి**

గణేశ్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తుగా వివరాలు నమోదు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రముఖులు, అత్యంత ప్రముఖుల పర్యటనలు, భారీ సాంస్కృతిక కార్యక్రమాల వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మండపాల వివరాలను ముందుగా నమోదు చేయడం ద్వారా భద్రత, ట్రాఫిక్, విద్యుత్, అగ్నిమాపక, పారిశుద్ధ్య తదితర ఏర్పాట్లను సమర్థంగా చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.నిమజ్జన ప్రాంతాల్లో వెలుతురు, బారికేడ్లు, తాగునీరు, రవాణా తదితర సౌకర్యాలను సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సరస్సుల సమీపంలో శాశ్వత నిమజ్జన ప్రాంతాల ఏర్పాటుపైనా ప్రభుత్వ స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**ప్రజల సహకారంతోనే విజయవంతం**

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో గణేశ్ ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని కమిషనర్ బి. సుమతి పేర్కొన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించి క్రమశిక్షణ, బాధ్యత, మతసామరస్యంతో వేడుకలను నిర్వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీసుల సూచనలు పాటించి సురక్షితంగా గణేశ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# మంథని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి

- **24గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి7గంటల కరెంటు**
- **విద్యుత్ డి.ఈ కి వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు-రైతులు**





**మంథని, సెప్టెంబర్ -12, నేటి శుభోదయ :** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమం లో భాగంగా శనివారం మంథని పట్టణంలో ని అంబేద్కర్ చౌక్ వద్ద రైతులతో కలసి బీజేపీ నాయకులు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ...రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతు గోస కనిపించడం లేదా, 24గం కరెంటు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 7గంటల కరెంటు ఇవ్వలేని పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి అర్థం అవుతుంది.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం లో రైతులు నీళ్ల కోసం ధర్నా చేయడం సిగ్గు చేటు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు వెంటనే రాజీనామా చేయాలనీ, బీజేపీ పాలిత ప్రాంతాలను చూసి సిగ్గు తెచ్చుకోవాలి అన్నారు. వెంటనే రైతులకు 24గంటల నాణ్యమైన కరెంటు అందించాలని లేదంటే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపక సత్యప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నియోజకవర్గ కో కన్వీనర్ నంపెల్లి రమేష్,మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, సబ్బాని సంతోష్,కొయ్యడ సతీష్, పగే రంజిత్, కొండ్రు లక్ష్మణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం,సీనియర్ నాయకు రాపర్తి సంతోష్,మట్ట శంకర్, మల్లారపు అరుణ్,చిలువేరు సతీష్,విశ్వాతేజ,సామల అశోక్, భానుప్రకాశ్, తొట్ల రాజు, రైతులు రమేష్, శ్రీనివాస్,రాజు,ఓదెలు, వెంకటేష్, రామూర్తి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులు దైవ దర్శనం

- **వర్షాలు బాగా కురవాలని శ్రీశైలం మల్లికార్జున స్వామినీ కోరుకున్నారు**
- **శ్రీమహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజుగౌడ్.**
- **వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంత టి రాజుగౌడ్ ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులు శ్రీశైలం యాత్రకు బయలుదేరి వెళ్లారు.శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు సందర్భంగా శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజుగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ వర్షా లు సరైన సమయానికి కురవక రైతులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వర్షాలు బాగా కురిసి రైతుల పంటలు బాగా పండి అందరూ సుఖసంతోషాలతో జీవించేలాచూడాలని ఆ శ్రీశైల మల్లికార్జున స్వామిని మొక్కుకుంటూ ప్రత్యేక పూజలు చేశామన్నారు.కార్యక్రమంలోశ్రీ మ హాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులు నూతన గంటి కృష్ణ మడపాకుల యాదగిరి, పల్లె శ్రీనివాస్ గౌడ్ ,యాట జలంధర్ ముదిరాజ్ ,ఎన్నుదుల మహేష్ అంతటి కృష్ణగౌడ్ ,ఆమంచ సంతోష్ ,నూతనగంటి చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల ధృవతార కామ్రేడ్ సీతారాం ఏచూరి.

- **రెండో వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎం తుర్కయంజాల్ కమిటీ ఘన నివాళి**
- **తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యుడు మండల సత్యనారాయణ.**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** భారతదేశ మార్క్సిస్టు మేధావి, ప్రజాస్వామ్యం సెక్యులరిజం కోసం దేశ సమైక్యత కోసం తుది శ్వాస వరకు కృషి చేయడమేకాకుండా, మతోన్మాద మనువాద శక్తులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య అభ్యుదయ లౌకిక శక్తులను ఏకం చేసి ఇండియా బ్లాక్ స్థాపించడంలో ప్రముఖ పాత్ర పోషించి, ప్రపంచ దేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన మార్క్సిస్టు నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా వారికి సిపిఐ(ఎం) తుర్కయంజాల్ కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి రెండో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా సిపిఐఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.సీతారాం ఏచూరి భారతదేశంలో వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ అంచెలంచెలుగా జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు.దేశంలో సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. పార్లమెంటరీ వ్యవస్థపై లోతైన అవగాహనతో ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రజా ఐక్యత కోసం కృషి చేశారని అన్నారు.సీతారాం ఏచూరి గొప్ప రాజకీయ నాయకుడే కాకుండా.మార్క్సిస్టు సిద్ధాంతంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, అద్భుతమైన వక్త, రచయిత అని కొనియాడారు. విభిన్న రాజకీయ పార్టీలతో ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల ఐక్యత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు."ప్రజల కోసం పోరాడే ప్రతి ఉద్యమంలో సీతారాం ఏచూరి ఆలోచనలు, సిద్ధాంతాలు, పోరాట స్ఫూర్తి మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని, కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి అమర్ రహేసీతారాం ఏచూరి ఆశయాలు వర్ధిల్లాలి!ప్రజా ఉద్యమాలు వర్ధిల్లాలిఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ ,కె అరుణ్ కుమార్ ,ఇల్లూరు భాస్కర్ ,కే శారద ,పి శ్రీనివాసులు సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి ఐతరాజు కృష్ణ ఎంఎస్ఆర్ నగర్ శాఖ సభ్యుడు నకుమల్ల యాదగిరి పార్టీ సీనియర్ నాయకులు మద్దెల యాదయ్య ఎ మాధవరెడ్డి శ్రీశైలం తుర్కయంజాల్ డివైఎఫ్ఐ కార్యదర్శి జి సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి - సోలిపేట సర్పంచ్ రాజేందర్ రెడ్డి

- **రూ.30 లక్షల హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం**



**షాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సోలిపేట సర్పంచ్ రాజేందర్ రెడ్డి తెలిపారు. షాబాద్ మండలంలోని సోలిపేట గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు సర్పంచ్ రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ కృష్ణ యాదవ్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఖిల్లా మైసమ్మ తల్లి బోనాలు

- **అంగరంగ వైభవంగా బోనాల సమర్పణ..**
- **సర్పంచ్ వానరాశి రాములమ్మ, తనయుడు వానరాసి వెంకటేష్**
- **మాజీ ఎం పి పి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీటీసీ అంబాజీ**



**తలకొండపల్లి, సెప్టెంబర్ 12,నేటి శుభోదయ :** తలకొండపల్లి: మండలంలోని వెల్జాల్ గ్రామంలో ఖిల్లా మైసమ్మ బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు.సర్పంచ్ వానరాశి రాములమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి వాడ నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు.డప్పు వాయిద్యాలు, డమరుకాల మోతలు, విన్యాసాలు, గ్రామ యువకుల ఉత్సాహంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడంతో గ్రామం భక్తులతో కిక్కిరిసింది. బోనాల పండుగ సందర్భంగా ఆలయాలన్నీ ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెల్జాల్ గ్రామంలో ఈసారి ఖిల్లా మైసమ్మ తల్లి బోనాల పండుగ ఎంతో అద్భుతంగా, భక్తిభావంతో నిర్వహించడం అభినందనీయమన్నారు.గ్రామ సర్పంచ్ రాములమ్మతో పాటు తనయుడు వాన రాశి వెంకటేష్ బోనాల నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలు, యువకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యుడు ముజీబ్ రహమాన్, ఏం సి డైరెక్టర్ చిర్ల వెంకట్ రెడ్డి,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, విజయ్ యాదవ్, ,గ్రామ పెద్దలు, మాజీ ఎంపీటీసీ అంబాజీ, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్క్ లో వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం





**నాగోల్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** నాగోల్ డివిజన్‌లోని మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్క్ లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర వ్యహించారు. నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలనే వినియోగించాలని సూచించారు.

## రాజీ మార్గమే సరియైన మార్గం

- సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది



**మంథని, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ** మంథని కోర్టు ప్రాంగణం లో శనివారం జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ రాజీ మార్గమే సరియైన మార్గం అని,పరస్పర అంగీకారంతో కేసుల పరిష్కారం చేసుకొని సమయాన్ని ఆదా చేసు కోవాలని, దీని ద్వారా తీవ్ర మైన నేరాలకు సంబంధించిన కేసులు త్వరగా పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, ఏపీపీ అర్ర కుమార్, ఎజీపీ ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు రగొత్తం రెడ్డి, సువర్ణ చంద్ర శేఖర్, కటకం శ్రీనివాస్, శశి భూషణ్ కాచే,అశోక్ రెడ్డి, వ్యాస్, మంథని ఎస్ ఐ సందీప్, బ్యాంక్ అధికారులు, కక్షి దారులు, పోలీసు సిబ్బంది, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ చైర్మన్‌గా నియమితులైన మధు యాష్కి గౌడ్ గారికి ఘన సన్మానం.



**గడ్డి అన్నారం, సెప్టెంబర్ 12 , నేటి శుభోదయ :** గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల సునీల్ బాబు గారి ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ మధు యాష్కి గౌడ్ గారి నివాసానికి వెళ్లి, శాలువా మరియు గజ పూలమాలతో ఘనంగా సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ప్రజా సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో నిరంతరం ముందుండే మధు యాష్కి గౌడ్ గారికి దక్కిన ఈ గౌరవం మనందరికీ గర్వకారణం. వారు ఈ బాధ్యతలో మరింత విజయవంతంగా రాణించి, దేశవ్యాప్తంగా పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాము.ఈ కార్యక్రమంలో గండి జగన్ యాదవ్, మద్దూరి శ్రీనివాస్, వై.వి. కృష్ణారెడ్డి, సాయి కుమార్ (డింపు) మహేష్ తదితరులు పాల్గొన్నారు.మద్దెల సునీల్ బాబు అధ్యక్షులు, గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ.సంబంధిత అంగన్వాడీ కేంద్రాల నోటీస్ బోర్డులలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మార్క్సిస్టు మేధావి ఏచూరి రెండవ వర్ధంతి

- యాచారం సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ
- సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** మాల్ కేంద్రంలో ప్రపంచ మేధావి ,సిపిఎం అగ్ర నేత, సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ఉత్తమ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా సిపిఎం యాచారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి,పూలమాలవేసి,నివాళులర్పించడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ మాట్లాడుతూ,కామ్రేడ్ సీతారాం ఏచూరి ఉన్నతమైన కుటుంబంలో పుట్టి నిరంతరం పేద ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు.ఈ సీతారాం ఏచూరి జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో విద్యార్థిగా చదువుతున్న సమయంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని విధించిన సమయంలో ఎవరూ ఆమెకు వ్యతిరేకంగా మాట్లాడని సమయంలో సీతారాం ఏచూరి ఆమెకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆమె వైఛాన్సలర్ పదవిని రాజీనామా చేపించిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. అయినా జేఎన్యు అ అధ్యక్షుడిగా ఎన్నికై విద్యార్థుల సమస్యల మీద పోరాటం చేస్తూ అదే విధంగా దేశంలో ఉన్న విద్యార్థుల సమస్యల మీద ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు బాధ్యతలు కూడా నిర్వహించాడని గుర్తు చేశారు. అయినా బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికై రాజ్యసభలో ఆయన ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు కూడా శ్రద్ధగా వినే వాళ్ళని అన్నారు. ఆయన రాజ్యసభ సభ్యుడు ఉన్నప్పుడే ఉత్తమ పార్లమెంట్ సభ్యుడుగా గుర్తు పొందారు అని అన్నారు. కేంద్రంలో ఉన్న మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న అన్ని లౌకిక రాజకీయ పార్టీలను ఏకం చేసి ఇండియా కూటమి ఏర్పాటు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి బ్రతికి ఉన్నప్పుడు నిరంతరం పేద ప్రజలకు హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ చనిపోయిన తర్వాత కూడా ఆయన మృతదేహాన్ని మెడికల్ పేద విద్యార్థుల పరిశోధన కోసం మృతదేహాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఆయన ప్రపంచ మేధావిగా గుర్తు పొందారని అన్నారు. ఆయనకు నివాళి అర్పించినట్టంటే కేంద్రంలో ఉన్న మతోన్మాద బీజేపీ పార్టీకి పోరాటం చెయ్యడమే నిజమైన అసలైన నివాళులు అర్పించడం అని అన్నారు. విద్యార్థులు, యువకులు , పేద ప్రజలు కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్ ,ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, కే తావు నాయక్, కే జగన్, విప్లవ కుమార్, శాఖ కార్యదర్శి బి సత్యనారాయణ , కుంటూర గిరి కాంత్, భూషణ్, నాయకులు సాయికుమార్, బీ జంగయ్య, రాములు, రమేష్, వెంకటేష్, శ్రీకాంత్, రాజు, నరసింహ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘాల పదవీకాలం ముగిసింది

- ప్రతి యూనియనుకు సమాన హోదా కల్పించాలి
- అర్జీ త్రీ ఏపీఏ జీఎంలకు టీబీజీకేస్ వినతి





**మంథని, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీల పదవీకాలం ఈనెల 8వ తేదీన ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించేంతవరకు సింగరేణిలోని అన్ని యూనియన్లకు కమిటీల నిర్వహణ మరియు ఇతర అంశాలలో సమాన అవకాశాలు కల్పించాలని కోరుతూ ఆర్ జి 3డివిజన్ జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గారికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సూచన మేరకు అర్జీ త్రీ, ఏపీఏ సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, పిట్ కమిటీల నాయకులు శనివారం సాయంత్రం జి ఎం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగెల్లి సాంబయ్య గారు మాట్లాడుతూ2023 డిసెంబర్లోనే ఆర్ఎల్సి నేతృత్వంలో రెండు సంవత్సరాలకాల పరిమితితో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన సంఘాలు వివిధ కారణాల చేత 9 నెలలు ఆలస్యంగా గెలుపొందిన పత్రాన్ని సైతం రెండు సంవత్సరాల పరిమితితోనే తీసుకున్నారని వివరించారు. ఈ లెక్కన ఏఐటియుసి ,ఐఎన్టీయూసీ సంఘాలు రెండు సంవత్సరాల 9 నెలల పాటు కార్మికులకు ప్రాతినిధ్యం వహించాయని గుర్తు చేశారు.ఇట్టి విషయమై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి గారు మరియు సింగరేణిలోని మరో రెండు యూనియన్లు సైతం ఆర్.ఎల్.సి మరియు సింగరేణి సి అండ్ ఎం డి మరియు డైరెక్టర్ పా గారికి వినతి పత్రం సైతం అందజేశారు. అంతేకాకుండా వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టులో ఫీల్ దాఖలు చేయగా కేసు విచారణకు స్వీకరించారని ఈనెల 22న వాదనలు జరగనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈసంపల్లి రమేష్ సెంట్రల్ కమిటీ నాయకులు గట్టు శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ రెడ్డి బోయినపల్లి శ్రీకాంతరావు, ఎల్ పి ఫిట్ సెక్రెటరీ వివి గౌడ్, సిహెచ్పి ఇన్చార్జ్ బుద్దే ఉదయ్,ఓసి టు అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ వీరగోని సంతోష్ గౌడ్ డివిజన్ కమిటీ నాయకులు అల్లంతి రుపతి దాసరి మల్లేష్ పూసాల శేఖర్, మాదాసి చంద్రయ్య,దద్దెడ చంద్రశేఖర్, దూల కంటి రాఘవరెడ్డి,కొప్పుల సురేష్, పెరిక రమేష్ ,టి వెంకటేష్ టి కుమార్, సుధాటి సుగుణాకర్ రావు, చింతపట్ల సతీష్ నీలం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ వ్యాఖ్యలకు నిరసన: తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా.



**మహేశ్వరం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్యారగారి శ్రీధర్ గారి ఆధ్వర్యంలో మొన్నటి రోజున శాసన సభాధిపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై బిఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గార్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఎస్సీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# కామ్రేడ్ సీతారాం ఏచూరి నేటితరం యువతకు స్ఫూర్తి

- రెండు గోల్డ్ మెడల్స్ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కోసం త్యాగం
- సిపిఐ ఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ సామెల్
- ఇబ్రహీంపట్నం సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గ రాములు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఇబ్రహీం పట్నం మండల పట్టణ కేంద్రంలో సీతారాం ఏచూరి ఆశయాలను సాధించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సామేల్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సామెల్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశలను సాధించాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించిన ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి సిపిఎం జాతీయ కార్యదర్శిగా ఎదిగారని అన్నారు. పార్లమెంట్ రాజ్యసభలో ప్రజా సమస్యల పైన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేవారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన వ్యక్తి ఏచూరి అన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతకు కృషి కృషి చేశారు. నేటి తరం నాయకులు ఏచూరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన చట్టసభలు వ్యక్తిగత దూషణతో ప్రజా సమస్యలను పక్క దారి పట్టిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దరఖాస్తు చేసుకున్న ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు వెంటనే నూతన పెన్షన్లు ఇవ్వాలి. ఉచిత బియ్యం ఇస్తున్నామని ఆర్భాటం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలకు బియ్యంతో పాటు 14 రకాల సరుకులను ఉచితంగా పంపించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసినప్పుడే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళులన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, గణేష్, మండల నాయకులు ప్రభుదాసు, నర్సింహా, ముసిలయ్య, పురుషోత్తం, మాజీ సర్పంచులు పోచమోని కృష్ణ, పెద్దులు, నాయకులు దాసు, నిట్టు నర్సింహా, స్వామి, విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రహదారులు , వంతెనల నిర్మాణానికి భారీగా నిధులు

- హర్షం వ్యక్తం చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, సెప్టెంబర్ 12 , నేటి శుభోదయ :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు.శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా, క్రీడా,మౌలిక వసతులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లే గ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం,డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు,విశాలమైన క్రీడా మైదానాలు,బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం,సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక



మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతాభావంతో చదువుకోవాలని సూచించా రు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని,ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ, నిరం తర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి,మంచాల్ తహశీల్దార్,ఆరుట్ల సర్పంచ్ శోభారాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైరా- తల్లాడ, ఏన్కూరు-జూలూరుపాడు రహదారి విస్తరణ చేయాలి

- ఫోర్ వే లైన్ కోసం మంత్రి వెంకటరెడ్డి ని కోరిన వైరా ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఏన్కూర్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వైరా నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌక ర్యాలు కల్పించాలని కోరు తూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. శనివారం అసెంబ్లీ మంత్రుల ఛాంబర్‌లో మం త్రిని మర్యాదపూర్వకంగా క లిసిన ఎమ్మెల్యే పలు అభి వృద్ధి పనులతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.వైరా నుంచి తల్లాడ, ఏన్కూర్ మీదుగా జూలూరుపాడు వరకు ఉన్న ప్రధాన రహదారిని నాలుగు వరుసల రహదారిగా విస్తరించాలని వైరా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ మార్గంలో నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

### గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం

నియోజకవర్గంలోని వివిధ గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానించేలా కొత్త లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ప్రస్తుతం ఉన్న రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో విస్తరణ, మరమ్మతు పనులు చేపట్టాలని మంత్రికి వివరించారు. రహదారుల వ్యవస్థ బలోపేతం అయితే ప్రజల ప్రయాణం సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వ్యాపార కార్యకలాపాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఆకలితో ఉన్న వారికి ఆహార దానం

## ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వద్ద సుమారు 200 మందికి మధ్యాహ్న భోజనం పంపిణీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఆకలితో ఉన్న వారికి అండగా నిలవడం, ఆపదలో ఉన్నవారికి మానవతా దృక్పథంతో సహాయం అందించడమే లక్ష్యంగా యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. దీమా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వద్ద సుమారు 200 మందికి మధ్యాహ్న భోజనాన్ని పంపిణీ చేశారు. క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులతో పాటు రోజువారీ భోజనం కూడా భారంగా మారుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం ఒక పూట భోజనం అందించడం ద్వారా వారికి కొంత ఊరట కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో ఆకలితో ఉన్న వారిని గుర్తించి, వారికి ఆప్యాయతతో భోజనం అందించారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కింతల విజయరాణి, ఉపాధ్యక్షురాలు శ్రావ్య అర్చన, కొలిపాక సాయికిరణ్, మొహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ అవసరమైన వారికి భోజనం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆకలితో ఉన్న వ్యక్తికి ఒక పూట భోజనం అందించడం కేవలం ఆహారం ఇవ్వడం మాత్రమే కాదని, ఆ సమయంలో అతనికి అండగా నిలవడమని అన్నారు. మానవత్వం, సేవాభావం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని, సమాజంలో అవసరమైన వారిని గుర్తించి వారికి చేతనైన సహాయం అందించాలనే లక్ష్యంతో యూనివర్సల్ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించిన దీమా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి, నిర్వాహకులకు ట్రస్ట్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్ర



మాలకు సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా మరిన్ని మానవతా కార్యక్రమాలను కలిసి నిర్వహించేందుకు సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలు, ఆకలితో ఉన్న నిరుపేదలను గుర్తించి వారికి అవసరమైన సమయంలో సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఆహార పంపిణీతో పాటు విద్య, వైద్యం, పేద కుటుంబాలకు సహాయం, అత్యవసర పరిస్థితుల్లో మానవతా సేవలు వంటి పలు కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఒక్కరి ఆకలి




తీర్చడం చిన్న సహాయం కావచ్చు, కానీ ఆ వ్యక్తికి అది ఆ రోజు అందిన గొప్ప మానవత్వం కావచ్చనే సందేశంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ సూచించారు. శామీర్‌పేట్ పెద్ద చెరువులో నిమజ్జన ఏర్పాట్లను శనివారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్, కీసర డిప్యూటీ కమిషనర్ రామలింగం, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జన వేదిక, పరిసర ప్రాంతాలను పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.నిమజ్జనం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రతను పటిష్టం చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, బారికేడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సహాయక బృందాలు, సంబంధిత శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖతో పాటు అన్ని విభాగాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటిస్తూ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.ఇతర చెరువుల పరిశీలనశామీర్‌పేట్ పెద్ద చెరువుతో పాటు దేవరయాంజాల్, పోతాయిపల్లి చెరువులను కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో డీఈ మాధవచారి, ఏఈ నీరీషారెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మట్టి గణపతుల పంపిణీ...బి. రాజేందర్




**మేడ్చల్ కలెక్టరేట్ , సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయ పర్యావరణ ఇంజనీర్ బి. రాజేందర్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది సమన్వయంతో వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, మట్టి గణపతి విగ్రహాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.జీడిమెట్ల పారిశ్రామిక సంఘం భవనం, బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రి సమీపం, కూకట్‌పల్లి మెట్రో రైలు నిలయం సమీపం, కుత్బుల్లాపూర్ సుభాష్‌నగర్‌లోని బోధి సత్వ పాఠశాల, కొంపల్లి, ఆనంద్‌బాగ్, రాంపల్లి, నాగారం ప్రాంతాల్లో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగుల వినియోగం వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. సహజ మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు.మట్టి గణపతి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో పాటు పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయని తెలిపారు. భక్తులు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..





**మియాపూర్, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
పర్యావరణ పరిరక్షణను ప్రజా బాధ్యతగా భావిస్తూ, పర్యావరణహిత వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో గతం లో మాదిరిగానే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్–మక్త మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రజయ్ షెల్టర్స్, అలాగే మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ప్రజయ్ షెల్టర్స్‌లో జరిగిన కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యలమంచి ఉదయ్ కిరణ్, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, మన సంప్రదాయాలను గౌరవిస్తూనే పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణహితంగా వినాయక చవితిని జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి లభించిన స్పందన అభినందనీయమని పేర్కొన్నారు.అదేవిధంగా యువనాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలని ప్రశాసించారు అదేవిధంగా శ్రీరంగాపురం కాలనీలో యలమంచి ఉదయ్ కిరణ్ , కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కేశవరావు , మూర్తి మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మన సంప్రదాయం మన బాధ్యత, మన పండుగ మన పర్యావరణం అనే సందేశంతో ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. పండుగల సంబరాలను కొనసాగిస్తూనే ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ రెండు కార్యక్రమాల్లో శంకర్, గోపాల కృష్ణ, కేశవరావు, మూర్తి, రాంచందర్ గౌడ్, రవి కుమార్, రాధమ్మ, విజయ లక్ష్మి , సుజాత, ప్రశాంత్, శ్రీనివాస్, విజయ్, రమేష్, శరత్, సుబ్బు, శివ, రాంబాబు, రాధాకృష్ణ, వంశీ, రత్నచారి, సాంబశివరావు, జయ, శ్రీకాంత్, సతీష్, నవీన్, జయలక్ష్మి , సంజయ్, ప్రవీణ్, గురువులు, నాగసాయి, శశి, రామారావు, వెంకట్, జ్యోతి, సాయి కిరణ్, సాయమ్మ, వేదాన్ష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, ప్రజలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రామప్రభు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరికలు..



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో శేరిలింగంపల్లి నియోజకవర్గము మియాపూర్ కి చెందిన అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో పలువురు నాయకులు యువత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో చాలా అవస్థలు పడుతున్నారని.. అంతే కాకుండా కేసీఆర్ ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలకు గండి కొట్టి ప్రజల జీవన ప్రమాణాలు, స్థితిగతులు నేడు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ తిరిగి కెసిఆర్ అధికారం లోకి వచ్చి ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆకాంక్షతో బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సీనియర్ నాయకులు కలిదిండి రోజా, గంగాధర్, అట్టేపల్లి పురుషోత్తం, అట్టేపల్లి శ్రీరాములు, అట్టేపల్లి దయాకర్,ఎస్ ఆర్ బాబ్జీ, కృష్ణ, వీర రమేష్, తంగెళ్ల శ్రీనివాస్, యెడ్ల హరినాథ్, నాగిశెట్టి వినీత్, అట్టేపల్లి ప్రశాంత్, అడప అజయ్, శ్రీనివాస్ గౌడ్, అడప యాక య్య, హనీఫ్, ఎం. గంగాధర్, ఎ. దేవేందర్, ఎం.సాయి కుమార్ గౌడ్, కె. శ్రీను, కె.రాజు, టి. ప్రదీప్, సత్తి, చిన్న, నవీన్, తరుణ్, గన్నీ, పండు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ ఆగమనం



**మియాపూర్, సెప్టెంబర్ 12 , నేటి శుభోదయ :**
మియాపూర్ జనప్రియ వెస్ట్ సిటీలో వక్రతుండ యువశక్తి బృందం ఆధ్వర్యంలో గణేష్ ఆగమన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నృత్యాలు, కోలాటాలతో గణనాథుడిని ఘనంగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మల్లేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోటి సంతోష్ రెడ్డి, గోపరాజు శ్రీనివాస్, కలిదిండి రోజా, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల నృత్యాలు, కోలాటాలతో జనప్రియ వెస్ట్ సిటీ పరిసరాలు సందడిగా మారాయి. గణనాథుడి ఆగమనాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

# బాంసెఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి .

- **బీవీఎం రాష్ట్ర అధ్యక్షులు భూంపల్లి రవితేజ..**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ**
జగిత్యాల్ జిల్లాలోని జరగబోయే బాంసెఫ్, రాష్ట్రీయ మూలినివాసి సంఘ్ 13 వ మహాసభలకు తెలంగాణ నలుమూలల నుంచి విద్యార్థులు యువత నిరుద్యోగులు మేధావులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు భూంపల్లి రవితేజ కోరారు. ఈ సందర్భంగా బివిఎం నాయకుడు మాట్లాడుతూ ఈ సభల్లో ఓబీసీల కులదారిత జనగణన కోసం మరియు ఎన్నికల్లో ఈవీఎంలు ఉపయోగించడం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమనే అంశం పైన నీట్ పేపర్ లీకు కావడం అనేది విద్యార్థుల యొక్క జీవితాలతోనే చెలగాటమని అంశం పైన, ప్రభుత్వ సంస్థలను అమ్మివేయడం లేదా మూసివేయడం ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించడం ఉద్యోగ అవకాశాలు అందుబాటులో లేకుండా చేసే కుట్ర అనే అంశం పైన , ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేయడం ప్రైవేట్ ఆస్పత్రులను ప్రోత్సహించడం ప్రజలకు వైద్యం అందించటానికి నిరాకరించే కుట్ర అనే అంశం పైన ఇలాంటి ఎన్నో సామాజిక అంశాల పైన చర్చ మహాసభల్లో జరగబోతుంది. కాబట్టి దీనికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం బివిఎం ఇంచార్జి శశాంక్, తరుణ్, అశోక్, అభినయ్, ప్రదీప్, దీక్షిత్, రాహుల్, వంశీ , బివిఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

- రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు : జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగరాజు
- జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో 3 వ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి





**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలుపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటుచేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ/వైవాహిక వివాదాలు, ప్రీ–లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడ దగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. ప్రాచీన కాలం నుంచే మన సంస్కృతిలో సామరస్య పరిష్కార వ్యవస్థలు ఉన్నాయని, లోక్ అదాలత్ అనేది వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో ముగించే సరళమైన మార్గమని తెలిపారు. కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని సంబంధిత పక్షాలకు తిరిగి చెల్లిస్తారని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందని, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, కక్షలు–కార్పణ్యాలు లేకుండా రెండు పక్షాలకూ విన్–విన్ ఫలితం లభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఇరుపక్షాల అంగీకారంతో తీర్పు వెలువడటం వల్ల మళ్లీ ఉన్నత కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవసరం ఉండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో ఖమ్మం జిల్లా న్యాయశాఖ, పోలీసు విభాగం, న్యాయవాదుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి మెట్రోపాలిటన్ ప్రాంతాలతో పోటీపడి ఈ స్థాయిని సాధించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల బాధితులకు, వివాదంలో ఉన్న ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.
చిన్న చిన్న వివాదాలను ఇరుపక్షాలు కూర్చుని మాట్లాడుకోవడం వల్ల న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గుతుందని తెలిపారు. పోలీసు శాఖ, బార్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ అదాలత్ ద్వారా గరిష్ట సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. గత లోక్ అదాలత్‌లో దాదాపు 5,800 కేసులు పరిష్కారం కాగా, ప్రస్తుతం 7,800 కేసులు సిద్ధంగా ఉన్నాయని, ఈ సంఖ్యను 10,000 దాటించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శీనయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి. కృష్ణార్జున్, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, జ్యోతిర్మయి, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి , పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్/ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్, శ్రీనగర్‌లో వినాయకచవితి వేడుకలు

- పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మట్టి గణపతుల విశిష్టతలను తెలియజేసిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో వినాయక చవితి పండుగ సందర్భంగా సకలాభీష్ట ప్రదాత అయిన వినాయకుని పుట్టిన రోజు వేడుక వినాయక చవితిని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతి విగ్రహాలను చిన్నారులు తమ చిన్ని చిన్ని చేతులతో తయారుచేసి, ఆ విగ్రహాలకు పూజలు జరిపి అందరికీ ఉండ్రాళ్ళు, కుడుములు పంచారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని మట్టి గణపతుల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితి పండుగ విశిష్టతను తెలియజేసి ప్రకృతి శక్తులను పూజించే గొప్ప సంస్కృతి మన భారతీయ పండుగలలో ఉందంటూ పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్‌తో తయారుచేసిన రంగుల విగ్రహాలను పూజించడం ద్వారా అందులోని హానికర రసాయనాలు భూమిని, నీటిని, గాలిని కలుషితం చేసి ఎన్నో మూగజీవులకు, మానవాళికి ప్రాణ హాని చేస్తాయంటూ ప్రకృతి సహజసిద్ధమైన మట్టి గణపతులను పూజించి మనలను, మన భావితరాలను, అనేక జీవరాశులను కాపాడుకోవాలంటూ అది మన సామాజిక బాధ్యత అని తెలియజేసి అందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.
పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ గణాలకు అధిపతి, శబ్దాలకు జ్యేష్ఠరాజు, ప్రణవ స్వరూపుడు అయిన వినాయకుడిని పూజించవలసిన అవసరాన్నీ, పండుగ ప్రాముఖ్యతను వివరించి సాంప్రదాయాలు మరుగున పడిపోతున్న ఈ రోజుల్లో తమ పాఠశాల విద్యార్థులు ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమనీ, మన సంస్కృతి సాంప్రదాయలు కాపాడటానికి విద్యార్థులకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఎంతో ముఖ్యమని తెలిపి, అందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గోన్నారు.

# కాంగ్రెస్‌లోకి వలసల జోరు

- కామంచికల్ గ్రామ పంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ నుంచి 25 కుటుంబాల చేరిక

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. శనివారం ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడపగడపకూ చేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు జై, కాంగ్రెస్‌లో చేరికలకు సై అంటూ వలసల జోరు కొనసాగుతోందని అన్నారు.కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రతాపనేని రఘు, మాజీ సర్పంచ్ యాదా లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు,



ఆత్మ కమిటీ డైరెక్టర్ మక్కా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె. మైబు, జంగాల రామారావు, చింతకాయల వెంకన్న, బండారు నాగేశ్వరరావు, దాసరి వెంకటనారాయణ, అనంతనేని మురళి, లక్ష్మణ్, జంగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై స్పందించరా

- పడకేసిన పారిశుధ్యం
- కార్పొరేషన్ అధికారుల పనితీరు పై మండిపడ్డ మాజీ కార్పొరేటర్ తోట రామారావు





**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్ లో పడకేసిన పారిశుధ్యం పై, కార్పొరేషన్ అధికారుల పని తీరు పై శనివారం మాజీ కార్పొరేటర్ తోట రామారావు మరో సారి మండి పడ్డారు.48వ డివిజన్ ప్రాంత పరిధి పెద్దదని పూర్తి స్థాయిలో సిబ్బంది లేక పారిశుద్ధ్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిబ్బంది పెంచాలని, విపరీతంగా పెరిగిన చెట్లు,చెత్తను పరిశుభ్రం చేసే విధంగా వారంలో మూడు రోజులు జేసిబి కేటాయించాలని అనేకమార్లు మాజీ ప్రజా ప్రతినిధిగా వినతి పత్రం ఇచ్చిన స్పందించే పరిపాలన లేదని సామాన్య మానవుని పరిస్థితి ఏంటి అని కార్పొరేషన్ అధికారులపై మండిపడ్డారు.కార్పొరేషన్ అధికారులు స్పందించకపోయినా ఈ ప్రాంత మాజీ ప్రజా ప్రతినిధిగా వాళ్ళ సమస్యలపై స్పందించాల్సిన బాధ్యత మాపై ఉందని. ప్రజా ఆరోగ్య దృష్ట మా సొంత నిధులతో అనేకసార్లు జేసిబి ఏర్పాటుచేసి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిని సారించామని ప్రస్తుతం మరల సొంత నిధులతోనే జేసిబి ఏర్పాటు చేసుకొని స్థానిక గణేష్ నగర్ ప్రాంతంలో డ్రైనేజు,విపరీతంగా పెరిగిన చెత్తాచెదారులను, వినాయక చవితి పండగను పురస్కరించుకొని గణేష్ మండపాల స్థలాలు కూడా పరిశుభ్రం చేస్తున్నట్టు తెలియజేశారు. గత వారం భగీరథ పైపులైను నిర్మాణంలో కూడా మా సొంత ట్యాంకర్ తో ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సరఫరా చేయడం జరిగిందని. ఇలా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారంలో ఉన్న సందర్భంలో అనేకసార్లు కార్పొరేషన్ అధికారులకు సిబ్బంది విషయం, జేసిబి తదితర అవసరాల నిమిత్తం ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన స్పందించకపోవడం చాలా బాధాకరమని తెలియజేస్తూ, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రజలకు అవసరమైన పారిశుద్ధ్యం, మంచినీటిపై తగు చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలతో గల మెత్తారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బాబు, అంజయ్య, గుణ గంటి శ్రీనివాస గౌడ్, యాసారపు ఉపేందర్ , తోట రమేష్, చేతి క్రిష్ణ, రమణ, ప్రభాకర్, నవీన్,కిషన్ నాయక్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# కవిత కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ**
ఖమ్మం నగరంలోని స్థానిక గట్టయ్య సెంటర్ ఉపేంద్ర నగర్ లో గల కవిత డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్ డేని నిర్వహించి ఆహ్వానించారు. విద్యార్థి జీవితంలో డిగ్రీ దశ అత్యంత కీలక మని ఈ సమయంలోనే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన నైపుణ్యాలను పెంపొందించుకొని వారి జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని కవితా కళాశాల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఖమ్మం వి సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన జీవితంలో మంచి చెడుని తెలుసుకొని సక్రమమైన మార్గంలో వారి యొక్క అంతిమ లక్ష్యాలను సాధించాలని, విద్యార్థులే దేశానికి వెన్నుముక అని చక్కని మోటివేషనల్ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈగల్ ఫోర్స్ ఖమ్మం వి. విజయ రామ్ కుమార్ విద్యార్థులు ఖచ్చితమైన ప్రణాళిక సమయస్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కవిత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే తమ నైపుణ్యాలను మరింతగా మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కవిత పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పారుపల్లి రోజా రాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినాయకుడు వద్దు మట్టి గణపయ్యే ముద్దు

- రెజోనెన్స్ పాఠశాల విద్యార్థుల అవగాహన ర్యాలీ



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం శ్రీనివాస నగర్‌లోని రెజోనెన్స్ పాఠశాలలో వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణపై అవగాహన కల్పిస్తూ మట్టి వినాయకుడి ప్రతిమల వినియోగాన్ని ప్రోత్సహించారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన గణనాథుడికి విద్యార్థినీ విద్యార్థులు పూలు, పండ్లు, కొబ్బరికాయ, వివిధ రకాల ప్రసాదాలతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు, జ్ఞానం, మంచి ఆలోచనలు, క్రమశిక్షణ ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించారు. 21 రకాల పత్రి, వివిధ రకాల పుష్పాలతో వినాయకుడిని పూజించారు. వినాయక చవితి సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లాస్టిక్ వినాయకుడు వద్దు మట్టి వినాయకుడే ముద్దు మట్టి గణపయ్యా, ప్రకృతికి స్నేహితుడయ్యా అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె. నీలిమ పాఠశాలకు విచ్చేసి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వినాయక చవితి పండుగ ప్రాముఖ్యత, విశిష్టతను వివరించారు. గణపతి విఘ్నాలకు అధిపతి అని, హిందూ సంప్రదాయంలో ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా ముందుగా విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. భాద్రపద మాసంలో నిర్వహించే వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.ముఖ్యంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో తయారు చేసే విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జలకాలుష్యం ఏర్పడటంతో పాటు జలచరాలకు హాని కలిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వినాయక నవరాత్రుల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం పర్యావరణానికి హాని కలగకుండా మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సుంకరి భిక్షం గౌడ్



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** అన్ని గురుకుల పాఠశాలల సమయ సారణి మైనారిటీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ల మాదిరిగా ఉదయం 9 గంటలకు మార్చాలని, రాత్రి విధుల కు సిసి ఎల్ మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని, రెండవ శనివారం శలవు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తో ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పిఆర్ టియు టిఎస్ సంఘం ప్రాతినిధ్యం చేసి, త్వరలో ఉత్తర్వులు సాధిస్తామని పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సుంకరి భిక్షం గౌడ్ అన్నారు. జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు తో కలిసి రఘునాథపాలెం ఎంజేపీబీసీ గురుకుల పాఠశాల ను సందర్శించి ఉపాధ్యాయుల తో మాట్లాడారు. కార్యక్రమంలో పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

## వి వెంకటాయపాలెంలో నిర్వహించిన హెల్త్ క్యాంపు విజయవంతం : నూతి



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, సతీమణి నందిని విక్రమార్క సౌజన్యంతో భట్టి విక్రమార్క యువసేన ఆధ్వర్యంలో వి వెంకటాయపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల పరిధిలోని వి వెంకటాయపాలెం గ్రామంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, సతీమణి నందిని విక్రమార్క సౌజన్యంతో భట్టి విక్రమార్క యువసేన ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్ లు డాక్టర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే ఉచిత మెగా వైద్య శిబిరం భట్టి విక్రమార్క యువసేన ఆధ్వర్యంలో నిర్వహించటం అభినందనీయమని, వారు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు కిలారు వెంకటరమణ, రంగా జనార్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కరెంట్ కోతలపై రైతుల కన్నెర్ర

- కందుకూరులో సబ్‌స్టేషన్ ముట్టడి
- రైతులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మండలం కందుకూరులో విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కందుకూరు, దిద్దుపూడి, భరణిపాడు, లచ్చన్నగూడెం గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన ర్యాలీ నిర్వహించి సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు.24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఏడు గంటల విద్యుత్‌ను కూడా సక్రమంగా సరఫరా చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ సవాల్‌గా తీసుకుని, తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించారని అన్నారు. వ్యవసాయాన్ని దండగ నుంచి పండగగా మార్చి రైతులకు భరోసా కల్పించిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు.

**మళ్లీ కరెంట్ కోతలు ఎందుకు?**

రాష్ట్రంలో మళ్లీ విద్యుత్ కోతలు ఎందుకు విధిస్తున్నారని సండ్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల విద్యుత్ అవసరాలపై ముందస్తు ప్రణాళిక లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసైనా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.

**ఎరువుల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దు**

ఎరువుల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని సండ్ర ఆరోపించారు. యాప్ ద్వారా ఎరువుల పంపిణీ పేరుతో రైతులకు ఇబ్బందులు సృష్టించడం సరికాదన్నారు. చాలామంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేవని, గతంలో మాదిరిగానే కూపన్ల విధానంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.ఎరువుల కొరతను ముందుగానే గుర్తించి సరిపడా నిల్వలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కొన్ని పంటలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనని సండ్ర విమర్శించారు. రైతు కూలీలకు అండగా ఉంటామని, రైతు భరోసా పెంచుతామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులను ఇబ్బందుల్లోకి నెట్టకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రచారం సరికాదు**

కేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా నిధులు వెచ్చించి పనులను ముందుకు తీసుకెళ్తే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్వల్ప నిధులతో చేపట్టిన పనులకు మొత్తం ప్రాజెక్టు ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని సండ్ర విమర్శించారు.రైతులకు కోతలు లేని విద్యుత్ అందించి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.సండ్ర వెంకట వీరయ్య సబ్‌స్టేషన్‌లోకి వెళ్లి విద్యుత్ సరఫరాకు సంబంధించిన లాగ్‌బుక్‌ను పరిశీలించారు. లాగ్‌బుక్‌ను చూపించేందుకు అధికారులు తొలుత కొంత నిరాకరించడంతో విద్యుత్ సరఫరా పరిస్థితిపై మరిన్ని అనుమానాలు వ్యక్తమయ్యాయి. అనంతరం లాగ్‌బుక్‌ను పరిశీలించిన సండ్ర రైతులకు వాస్తవంగా ఎంతసేపు విద్యుత్ సరఫరా అవుతుందో, ఎంతసేపు అంతరాయం ఏర్పడుతుందో వివరాలను పరిశీలించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా తప్పించుకునే ధోరణి విడనాడి తక్షణమే కోతలు లేని విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కందుకూరులో రైతులతో ప్రారంభమైన ఈ ఆందోళన ఆరంభం మాత్రమేనని , విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తాత మధు శాసనమండలి సభ్యత్వం రద్దు చెయ్యాలి : డా జాడి రామరాజు నేత



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** తాత మధు శాసనమండలి సభ్యత్వం రద్దు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీపీ డా జాడి రామరాజు నేత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వం రద్దు చెయ్యాలని, అదేవిదంగా దళితుణ్ణి సీఎం చేస్తానన్న బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం కెసిఆర్ అగ్రవర్ణాల జాతికి చెందిన మాజీ బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు తో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన తాత మధు ను ఎందుకు సస్పెండ్ చెయ్యడం లేదో చెప్పాలని అన్నారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రము లోనే దిష్టి బొమ్మలు దహనం చెయ్యడం లో ప్రధమ ప్రైజ్ కోసం ముందుండే లక్ష్మణ్ బాబు అసెంబ్లీ స్పీకర్ అమ్మను అవమానపరిచిన కెసిఆర్ తాత మధు దిష్టి బొమ్మలు ఎందుకు దాహనం చెయ్యలేదో చెప్పాలని అన్నారు. అదే విదంగా బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు ను బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యకుండా కెసిఆర్ ఫామ్ హోస్ కాడ నినాదలు చేసిన దగ్గర పసుపు నీళ్లతో శుద్ధి చేసి దళిత జాతిని కించపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ ని తెలంగాణ రాష్ట్రం లోనే భూ స్థాపితం చేసి దళిత బహుజన వర్గాల బలం ఏమిటీ చూపించాలని అన్నారు. ఏటూరునాగారం మండలం లోని బి ఆర్ ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పాలేర్లు నాటి ఎమ్మెల్యే నేటి తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పాలేరులుగా పని చేస్తున్నా వాళ్ళే మొదటి బహుమతి కోసం పోటీ పడే లక్ష్మణ్ బాబు కెసిఆర్ తాత మధు దిష్టి బొమ్మ ఎందుకు తగలపెడతాలేడో చెప్పాలని అన్నారు. అదే విదంగా బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత జాతి బిడ్డ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటికి వచ్చినట్లు తిట్టడమే కాకుండా ఎస్ సి నాయకులు కెసిఆర్ ఫామ్ హౌస్ కాంగ్రెస్ దళిత నాయకులు వెళ్లి నినాదాలు చేసిన దగ్గర పసుపు నీళ్లతో శుది చేసి దళిత సమాజాన్ని కించపరిచిన కెసిఆర్ డీస్టిబొమ్మను దహనం చెయ్యడం లేదో లక్ష్మణ్ బాబు చెప్పాలని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే తాత మధు పై అట్రాసిటీ కేసు పెడుతూ శాసనమండలి సభ్యత్వం రద్దు చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు.

## సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,

- సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ద్వితీయ వర్ధంతి సభ



**ఖమ్మం, వైరా, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** భారత కమ్యూనిస్టు ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన సీపీఐ(ఎం) అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సభను నిర్వహించారు*ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి సాంబశివ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితాంతం పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, లౌకిక వాదం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. దేశంలో మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలు పెరుగుతున్న పరిస్థితుల్లో సీతారాం ఏచూరి చూపిన మార్గంలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి ఆశయాలను కేవలం స్మరించుకోవడం కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళని అన్నారు. సీపీఎం పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా పట్టణ నాయకులు గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, అమరనేని కృష్ణ, చిట్టోజి నాగేశ్వరరావు, పమ్మి విజయరాజు పాల్గొని కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులు అర్పించారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి -ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ఎంఈఓను భయభ్రాంతులకు గురిచేసి భయపెట్టారా..?
- మహిళా అధికారిణిని చూడకుండా సెల్‌ఫోన్ లాక్కున్నారని ఆవేదన
- విద్యా సమయాన్ని దుర్వినియోగం చేశారని మండిపాటు
- వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై వివాదం, యూటీఎఫ్ నాయకుల తీరుపై ఎంఈఓ ఫైర్
- ఆత్మ రక్షణ కోసం ఫోన్ రికార్డింగ్



**ఖమ్మం, కల్లూరు, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో తనపై యూటీఎఫ్ నాయకులు దౌర్జన్యంగా వ్యవహరించి, భయభ్రాంతులకు గురిచేశారని కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మ ఆరోపించారు. మహిళా అధికారిననే కనీస గౌరవం లేకుండా గట్టిగా మాట్లాడటంతో తీవ్ర ఆవేదనకు గురయ్యానని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు బాలికల హైస్కూల్‌లో విలేకరులతో ఎంఈఓ మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియలో తాను ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకే వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ అంశంపై తనతో చర్చించేందుకు యూటీఎఫ్ నాయకులు రావాలని కోరారని, నలుగురు మాత్రమే రావాలని చెప్పినప్పటికీ జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు కాపు ఆదినారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి అప్పారావు, కోశాధికారి కృష్ణ నాయక్, సీనియర్ ఉపాధ్యక్షులు అమర్నాథ్ తో పాటు ఉపాధ్యాయ నాయకులు సుమారు 20 మంది వరకు వచ్చి తనతో గట్టిగా మాట్లాడారని ఎంఈఓ తెలిపారు. దీంతో తాను తీవ్ర ఆవేదనకు గురయ్యానని చెప్పారు. మహిళా అధికారిననే చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం బాధ కలిగించిందన్నారు.--- ఆత్మరక్షణ కోసమే సెల్ ఫోన్ రికార్డింగ్వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై ఈ నెల 16, 17 తేదీల్లో జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి పూర్తి వివరాలు తెలియజేస్తానని తాను చెప్పినప్పటికీ నాయకులు మరింత గట్టిగా మాట్లాడారని పద్మ తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తన ఆత్మరక్షణ కోసం సెల్‌ఫోన్‌లో సంభాషణను రికార్డు చేయడం ప్రారంభించానని చెప్పారు. అయితే తన సెల్‌ఫోన్‌ను లాక్కొని, అందులోని రికార్డింగ్‌ను వారి ఫోన్లకు పంపించుకుని అనంతరం తన ఫోన్‌లోని రికార్డింగ్‌ను డిలీట్ చేశారని ఆమె ఆరోపించారు. ఈ ఘటనతో తాను తీవ్రంగా క్షోభకు గురయ్యానని తెలిపారు. --- విద్యా సమయం దుర్వినియోగం చేశారని ఆరోపణపాఠశాలల్లో విద్యార్థులకు బోధన సాగాల్సిన సమయంలో తన వద్దకు వచ్చి వివాదానికి దిగడం ద్వారా విద్యా సమయాన్ని దుర్వినియోగం చేశారని ఎంఈఓ పద్మ విమర్శించారు. తనను భయభ్రాంతులకు గురిచేసి పాఠశాలలో విధులు నిర్వహించకుండా అడ్డుకునేలా వ్యవహరించారని ఆరోపించారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉండగా తనపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని ఎంఈఓ పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆమె కోరారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

- డ్రరెజోనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల వినాయక విగ్రహాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వీడీవోస్ కాలనీలోని రెజోనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో శనివారం వినాయక చవితి వేడుకలను విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని స్వయంగా తయారు చేసిన వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు తమ చిన్నచిన్న చేతులతో మట్టి, పర్యావరణ హిత పదార్థాలతో వినాయక ప్రతిమలను తయారు చేసి వాటిని వివిధ రకాల పూలు, పండ్లు, ఆకులతో అందంగా అలంకరించారు. అనంతరం ఆయా విగ్రహాలకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి గణనాథునికి నైవేద్యాలు సమర్పించారు. కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుదాం అనే సందేశంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గణపతి విగ్రహాల తయారీ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించడం వల్ల నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగాపాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడంతో పాటు పర్యావరణానికి హాని కలగకుండా పండుగలను నిర్వహించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ప్రస్తుత కాలంలో పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని విద్యార్థుకు అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాల్లో బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని





పెంపొందించవచ్చనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో రెసొనెన్స్ ఇన్ఫో స్కూల్ డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు తదితరులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్న గంగిరెడ్డి వాళ్ళ మనుషులు

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఇటీవల కాలంలో ఎవరైనా చనిపోతే వారి బాధల్లో వాళ్ళు ఉంటే చనిపోయిన వారి సమాచారం తెలుసుకొని గంగిరెడ్డి వాళ్ళు హడావిడి చేస్తున్నారు. పాడే బయలుదేరే సమయానికి కంటే ముందుగా చేరుకుని పాడెను కథలనీయకుండా గంగిరెద్దుల విన్యాసాలు ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డబ్బులు ఇచ్చేంతవరకు పాడేను కదల నియ్యకుండా బంధువులను, మిత్రులను వెళ్ళనీయకుండా అడ్డంగా నిలబడి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇష్టానుసారంగా చనిపోయిన శవాన్ని కథలనీయకుండా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. శుభకార్యాల పేరిట హిజ్రాలు ఇబ్బందులు గురి చేస్తుంటే చావుల పేరిట గంగిరెద్దు మేళం వాళ్ళు ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న వీరు గతంలో పల్లెలకే పరిమితమైన ఈ సంస్కృతి పట్టణాలకు బాకీ ఎక్కడైతే ఎవరు చనిపోతారో సమాచారాన్ని ముందుగానే సేకరించి వేకువ జామునే వచ్చి అపార్ట్మెంట్ల ముందు వెళ్ళే ముందు నిలబడి పాడేను కదల లేకుండా ఉంటున్నారు. ఒకవేళ కుదరకపోతే స్మశాన వాటికల వద్ద దహనం చేసే దగ్గర పాడేను కదల లేకుండా అడ్డుపడుతున్నారు. ఇష్టానుసారంగా డబ్బులు అడుగుతున్నారు. కొందరు తమకు తోచిన రీతిలో ఇస్తున్నారు. సక్రమ రీతిలో అడిగేవారికి వెంటనే ఇస్తున్నారు. అలా కాని వారు బీరసారాలు చేస్తూ అడిగిన మొత్తాన్ని ముక్కుబట్టి



వసూలు చేస్తున్నారు. సంప్రదాయాలకు, సంస్కృతులకు కట్టుబడి వారు వారిని పొట్ట కొట్టకూడదని వారి పోషణ అర్థం డబ్బులు ఇస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ కొంత మేరకు వీళ్ళ వల్ల కూడా ఇబ్బందులు తప్పడం లేదు. అందులో కొందరు మంచి వారు ఉంటారు, కొందరు డిమాండ్ చేసేవారు ఉంటారు. మంచిగా అడిగి తీసుకునేవారికి సంతోషంగా ఇచ్చేవారు కూడా ఉన్నారు ఇది వారు గమనించాలి.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చిమ్మపూడి గ్రామ వాసి చింతల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

- యాదగిరిగుట్టలో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నిక
- యాదగిరిగుట్టలో ఘనంగా ఉత్సాహపూరితంగా విజయవంతంగా ముగిసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలు
- ఏఐవైఎఫ్ మహాసభలలో ఆమోదించిన తీర్మానాల అమలుకు యువజన ఉద్యమాలను బలోపేతం చేస్తాం
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతల రమేష్ వెల్లడి



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** అఖిల భారత యువజన సమాఖ్య( ఏ ఐ వై ఎ ఫ్) రాష్ట్ర స్థాయిలో రఘునాధపాలెం మండల వాసి చిమ్మపూడి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కార్యదర్శి చింతల రమేష్ కి కీలక బాధ్యతలు అప్పగించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి చింతల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఏఐవైఎఫ్ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మర్రి శ్రీమాన్,నేర్లకంటి శ్రీకాంత్ లు ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9,10 తేదీలలో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన చింతల రమేష్ మాట్లాడుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలలో విద్యార్థుల, నిరుద్యోగుల,మహిళల, ప్రజా సమస్యలపై పాలు తీర్మానాలు ఆమోదం చేసుకొని భవిష్యత్ పోరాటాలకు,ఉద్యమాలకు రూపకల్పన చేశామని, ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బయ్యారం ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని, ఖమ్మంలో ప్రభుత్వమే గ్రానైట్, వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించి పరిశ్రమలను స్థాపించి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని అనేక తీర్మానాలు చేశామని వారు తెలిపారు. యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ 3వ రాష్ట్ర మహాసభలు యువజన మహా ప్రదర్శన బహిరంగ సభ ఉత్సాహపూరితంగా విజయవంతంగా జరిగాయని, ఆ స్ఫూర్తితో ఈ తీర్మానాల అమలుకు భవిష్యత్ లో రాష్ట్ర వ్యాప్తంగా యువజన ఉద్యమాలను బలోపేతం చేస్తాం అన్ని వారు వెల్లడించారు.

## త్రివేణి పాఠశాలలో వైభవంగా ముందస్తు వినాయక వేడుకలు

- ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు







**ఖమ్మం, సెప్టెంబరు 12, నేటి శుభోదయ :** భక్తి, సంప్రదాయం, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటుతూ త్రివేణి పాఠశాలలో ముందస్తు వినాయక వేడుకలను ఘనంగా నిర్వహించారు. పర్యావరణహిత వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులు పూలు, పండ్లు, సహజసిద్ధమైన వస్తువులతో ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా వినాయక పూజ నిర్వహించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఉత్సాహభరిత నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులు ఆలపించిన భక్తిగీతాలు కార్యక్రమానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చాయి.ఈ సందర్భంగా డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ "వినాయక చవితి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేయడంతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతను నేర్పించే గొప్ప అవకాశాలు. ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం కలిగించడం అభినందనీయం" అని అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ "వినాయకుడి రూపంలోని ప్రతి అవయవం మనకు ఒక గొప్ప జీవిత సందేశాన్ని అందిస్తుంది. పెద్ద తల విశాలమైన ఆలోచనలకు ప్రతీక. పెద్ద చెవులు ఎక్కువగా వినాలని, చిన్న కళ్ళు ఏకాగ్రతతో విషయాలను గమనించాలని సూచిస్తాయి. తొండం పరిస్థితులకు అనుగుణంగా ఆలోచించే, అవసరానికి తగట్టు వ్యవహరించే సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. వినాయకుడి రూపంలోని ఈ విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలి. అదే సమయంలో పర్యావరణహితంగా పండుగలను జరుపుకోవడం ద్వారా ప్రకృతిని కాపాడే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ గుర్తించాలి" అని తెలిపారు.భక్తి, సంస్కృతి, కళల సందడితో సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. "మట్టి వినాయకుడు — మన ప్రకృతికి మేలు" అనే సందేశంతో పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడదాం

- గీతాంజలి విద్యార్థుల ప్రదర్శన




**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకుని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడదాం అని నినదిస్తూ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు మట్టి గణనాధులతో ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం రోజు మట్టితో తయారు చేసిన గణనాథుని పూజించాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలను వాడడం వలన పర్యావరణానికి విఘాతం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టి పద్మ, టి అరుణ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ విఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ఖమ్మంలో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
స్థానిక శ్రీనివాస నగర్ లో గల ఎస్ విఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో గణేష్ చతుర్థి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.విద్యార్థులు గణేశుని విశిష్టత, పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రసంగాలు, భక్తిగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు మాట్లాడుతూ “వినాయక చవితి మనలో భక్తి, ఐక్యత, క్రమశిక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి విలువలను పెంపొందిస్తుంది. విద్యార్థులు పండుగల సాంస్కృతిక ప్రాధాన్యతను తెలుసుకొని, బాధ్యతాయుతంగా జరుపుకోవాలి” అని వాతవరణ కాలుష్య నివారణ కోసం మట్టి ప్రతిమల్ని ఉపయోగించాలి అని అన్నారు.పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీ మోహన్ , ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థులకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఆనందోత్సాహాలతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 10,955 కేసుల పరిష్కారం

- సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రూ.27.90 లక్షలకు పైగా రిఫండ్ : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
జిల్లావ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉన్న 10,955 కేసులు పరిష్కరించామని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించిన 10,955 కేసుల్లో 985 ఎఫ్ఐఆర్ కేసులు, 3301 ఈ–పెట్టీ కేసులు, 6621 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు, 48 సైబర్ క్రైమ్ కేసులు ఉన్నాయని తెలిపారు. సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు మొత్తం రూ.27,90,612/- రిఫండ్ మొత్తాన్ని అందజేసినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు.“రాజీ మార్గం రాజ మార్గం” అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.అదే విధంగా జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# స్మార్ట్ కిడ్జ్ లో వేడుకగా గణేష్ చతుర్థి సంబురాలు

- మట్టి గణపతులనే పూజించాలని చైతన్య ర్యాలీ
- చిట్టి చేతులతో మట్టి గణపయ్యల తయారీ









**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం గణేష్ చతుర్థి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో మట్టి గణపయ్యలకు రూపం ఇచ్చి మట్టి గణపతిని పూజించాలనే సందేశాన్ని అందించారు. మట్టి గణపయ్యలతో నగ రంలో పాఠశాల చిన్నారులు చైతన్య ర్యాలీ నిర్వహించారు.మట్టి గణపతులను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో పూజించడం ద్వారా కాలుష్యాన్ని దూరం చేయవచ్చు అని తెలియజేస్తూ నిర్వహించిన అవగాహన ర్యాలీ నగర ప్రజలను ఆకట్టుకున్నది. పూల తో, పిండితో, పలురకాల ఆకులతో, పండ్లు, వివిధ రకాల కూరగాయలు, దినుసులతో వినాయక ఆకృతులలో ప్రతిమలను తయారు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ మాతృ వాక్య పరిపాలన కోసం వినాయకుడు నిరంతరం మాతృ ప్రేమను చాటి చెప్పారని తెలిపారు. ఎకో ఫ్రెండ్లీగా మట్టి గణపయ్యలను పూజించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయానిక రంగులతో రూపొందించిన వినాయకులను పూజించడం ద్వారా జల కాలుష్యం, వాయు కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపయ్యల విగ్రహాలను పూజించాలని కోరారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి ఎకో ఫ్రెండ్లీ గణపతిని పూజించాలని విద్యార్థులలో అవగాహన పెంచేందుకు తమ పాఠశాలలో విద్యార్థులతోనే పలు రకాల మట్టి వినాయకులను తయారు చేసే కార్యక్రమంతో అవగాహన కల్పించామని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలు సామూహికంగా ప్రజలలో చైతన్యాన్ని, సహకార భావనను, మైత్రి బంధాన్ని పెంపొందిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఆవిష్కరణలకు వేదిక-శ్రీ చైతన్య




**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :**
శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభవిద్యార్థుల ఆలోచనా శక్తిని సాంకేతిక ఆవిష్కరణలుగా మలుస్తూ, దేశంలోని వాస్తవ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అన్వేషించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2026 (ఎస్ఐహెచ్ – 2026) కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతకు నూతనోత్సాహాన్ని ఈ జాతీయ స్థాయి వేదిక ద్వారా యువతలోని ప్రతిభను వెలికితీసి, భవిష్యత్ ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దే అవకాశం లభిస్తోందని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక అన్నారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2026 పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రంగాలకు సంబంధించిన వాస్తవ సమస్యలను సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కరించేందుకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ గొప్ప వేదికగా నిలుస్తోందన్నారు. కళాశాలలో నిర్వహించిన అంతరత పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. మొత్తం 78 జట్లు పోటీల్లో పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా 43 జట్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. విద్యార్థులు తమ ఆలోచనలను కేవలం ప్రదర్శనలకే పరిమితం చేయకుండా వాటిని ఆచరణాత్మక పరిష్కారాలుగా అభివృద్ధి చేయడం ద్వారా సాంకేతిక రంగంలో తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారని తెలిపారు.కళాశాల డీన్ డాక్టర్ వి. సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచన నుంచి ప్రోటోటైప్ వరకు వెళ్లే దిశగా భారత విద్యా మంత్రిత్వ శాఖ,ఏ ఐ సి టీ ఈ, ఇన్స్టిట్యూషన్ 'ఏస్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విద్యార్థులకు అనుభవాత్మక అభ్యాసానికి చక్కటి వేదికగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సమస్యలను గుర్తించడం, అవసరమైన సమాచారాన్ని సేకరించడం, పరిశోధన చేయడం, పరిష్కారాలను రూపొందించడం, ప్రోటోటైప్ అభివృద్ధి, కోడింగ్, టెస్టింగ్ వంటి దశలను పూర్తి చేస్తూ తమ ఆలోచనలకు ఆచరణాత్మక రూపం ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ విద్యార్థుల్లో టీమ్ వర్క్ పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తోందన్నారు.కళాశాల రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ మురళీ మోహన్ మాట్లాడుతూ ఏఐ తో వినూత్న పరిష్కారాల రూపకల్పన ద్వారా , విద్యార్థులు కృత్రిమ మేధస్సు (ఏఐ), ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, సామాజిక సమస్యలకు సంబంధించిన పలు వినూత్న ప్రాజెక్టులను రూపొందించారని తెలిపారు.డిసెంబర్లో నిర్వహించనున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2026 గ్రాండ్ ఫినాలే లో విజేతలకు రూ.1.50 లక్షల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మరింత ఉత్సాహంతో తమ ప్రాజెక్టులను మెరుగుపరుచుకుని విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చే ఈ కార్యక్రమం ద్వారా “ప్రాబ్లెమ్ ఐడెంటిఫికేషన్ – రీసెర్చ్ – ఇన్నోవేషన్ – ప్రోటోటైపే – టెస్టింగ్ – సొల్యూషన్ ” అనే సమగ్ర ప్రక్రియను విద్యార్థులు అనుభవిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాంబాబు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, రీసెర్చ్ కోఆర్డినేటర్స్, మెంటర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "హిందీ దివస్, సంస్కృతి, ఐక్యతలకు ప్రతీక" : సర్వజ్ఞ చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఖమ్మం పట్టణం వీడివోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల నందు హిందీ దివస్‌ను పురస్కరించుకొని వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో హిందీ భాష పట్ల అవగాహన, ఆసక్తిని పెంపొందించేందుకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, హిందీ దివస్ యొక్క ప్రాముఖ్యత, దాని విశిష్టతను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. "హిందీ మన దేశానికి కేవలం ఒక భాష మాత్రమే కాదు, అది మన జాతీయ ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక" అని ఆయన ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ సభ 1949 సెప్టెంబరు 14న హిందీని భారతదేశ అధికార భాషగా ప్రకటించిందని, ఈ నిర్ణయం హిందీ భాషకు లభించిన గౌరవంగా మనం భావించాలని తెలిపారు. హిందీని ఎందుకు జరుపుకోవాలి, భారత రాజ్యాంగ సభ 1949, సెప్టెంబర్ 14న హిందీని భారతదేశ అధికార భాషగా ప్రకటించింది. ఈ నిర్ణయం ఏ ఒక్క వ్యక్తి తీసుకున్నది కాదు, వివిధ నాయకులు, నిపుణుల మధ్య సుదీర్ఘ చర్చల తర్వాత ఏకాభిప్రాయంతో దీనిని ఆమోదించారు. మహాత్మా గాంధీ వంటి మహనీయులు హిందీని దేశ రాజభాషగా చేయాలని గట్టిగా కోరారు. ఈ చారిత్రక నిర్ణయం ఫలితంగా, రాజ్యాంగంలోని అధికరణం 343(1) ప్రకారం దేవనాగరి లిపిలో ఉన్న హిందీని అధికార భాషగా గుర్తించారు అని ఆయన స్పష్టంగా వివరించారు. ఈ రోజు మనం అనుసరిస్తున్న 2026 హిందీ దివస్ యొక్క జాతీయ



థీమ్ "హిందీ: సాంప్రదాయ జ్ఞానం నుండి కృత్రిమ మేధస్సు వరకు" (Hindi: From Traditional knowledge to Artificial Intelligence) అని, హిందీ మన దేశాన్ని ఎలా ఏకం చేస్తుంది, ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఎలా గుర్తింపునిస్తుందో స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు. హిందీ నేర్చుకోవడం వల్ల జాతీయ ఐక్యత, సమన్వయం, ఉద్యోగ అవకాశాలు, సాంస్కృతిక అనుసంధానం, ప్రయాణం, జ్ఞానాభివృద్ధికి గల అవసరాలు, కారణాలు ఉన్నాయి అన్నారు.విద్యార్థులు ఈ పోటీల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. వక్తృత్వ పోటీలు, క్విజ్, వ్యాస రచన వంటి పలు విభాగాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో పాల్గొన్నవిద్యార్థులకు అభినంధనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ మున్నూరు కాపు జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా యర్రా అప్పారావు నియామకం

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షునిగా యర్రా అప్పారావు ఏకగ్రీవంగా నియ మితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ నియామక ఉత్తర్వులు ప్రకటించారు . జిల్లా అధ్యక్షునిగా యర్రా అప్పారావును ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు , ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు . ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో మున్నూరు కాపు జేఏసీని మరింత బలోపేతం చేసేందుకు కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . అదే విధంగా సామాజిక వర్గ ఐక్యత , సంక్షేమం , హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు . జిల్లాలోని మున్నూరు కాపు సమాజాన్ని సంఘటితం చేస్తూ వారి సమస్యలను సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంలో నూతన జిల్లా అధ్యక్షుడు కీలకంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా యర్రా అప్పారావుకు పలువురు నాయకులు , అభిమానులు , మున్నూరు కాపు జేఏసీ ప్రతినిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు . తనను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ కు యర్రా అప్పారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లాలో జేఏసీని మరింత బలోపేతం చేయడానికి , మున్నూరు కాపు సామాజిక వర్గం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని



అన్నారు .

# భక్తుల కోసం 'వినాయక వ్రతకల్పం' పుస్తక ఆవిష్కరణ

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ వ్యాపారవేత్త, ఖమ్మం క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, గెల్లా గ్రాండ్ అధినేత గెల్లా రవి భక్తుల కోసం ప్రత్యేకంగా ముద్రించిన 'శ్రీ వినాయక వ్రతకల్పం' పుస్తకాన్ని గెల్లా గ్రాండ్‌లో ఆవిష్కరించారు. వినాయక పూజా విధానం ప్రతి భక్తుడికి సులభంగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని ముద్రించినట్లు తెలిపారు.గెల్లా రవి మాట్లాడుతూ హిందువుల పండుగల్లో వినాయక చవితికి విశిష్ట స్థానం ఉందన్నారు. భాద్రపద శుద్ధ చవితి రోజున విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా జీవితంలోని విఘ్నాలు తొలగిపోవాలని కోరుకుంటారని తెలిపారు. సంప్రదాయబద్ధమైన పూజా విధానాన్ని అందరికీ అందించాలనే ఉద్దేశంతో పుస్తకాన్ని భక్తులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ప్రముఖ వ్యాపారవేత్త కల్వకుంట్ల గోపాల్, సీనియర్



జర్నలిస్ట్, వాసవి జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక సభ్యులు టీవీస్ చక్రవర్తి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఉపయోగపడే పూజా విధానాన్ని పుస్తక రూపంలో అందించడం అభినందనీయమన్నారు. గెల్లా రవి సేవాభావంతో, సాదాసీదాగా ఉంటూ సమాజంలోని అన్ని వర్గాలతో కలిసిమెలిసి ఉంటారని కొనియాడారు.కార్యక్రమంలో పులిపాటి వాసవి నగర్ అధ్యక్షులు కొదుమూరి భద్రయ్య, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీకాంత్, జిల్లా ఆర్య వైశ్య సభ నాయకులు బూర్లె పుల్లారావు, వ్యాపారవేత్తలు గెల్లా శ్రావణ్, గెల్లా సుజన్ కుమార్, వందనపు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో పువ్వాడ కుటుంబం

- **15 ఏళ్లుగా పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అనేక సేవా కార్యక్రమాలు**
- **పువ్వాడ జన్మదిన వేడుకకు సేవా కార్యక్రమం, దివ్యాంగులకు కృత్రిమ పాదాల వితరణ**

**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ధన్నారంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరుకు శనివారం మోటర్‌ను బిగించి నీటి సరఫరాను ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తూ, ధన్నారాన్ని మున్సిపాలిటీలో ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.అనంతరం స్థానికులు సుధాకర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి చిట్యాల చరణ్ రెడ్డి, గోవింద్, గడ్డం వినోద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



**జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమం**

ఈ నేపథ్యంలో మమతా వైద్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 88 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేయనున్నారు. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించి, వారు మరింత స్వావలంబనతో ముందుకు సాగేందుకు తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. "జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమమే అర్థం" అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పువ్వాడ కుటుంబం సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలవనుంది. ఈ జన్మదిన వేడుక సేవా కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలుగా పువ్వాడ 75వ పుట్టినరోజు నాటి నుంచి ప్రతి ఏడాది నిర్వహిస్తూ సేవా భావంతో ముందుకు సాగుతున్నారు. ఈ ఏడాది వరకు దాదాపు 1000 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాలు వితరణ చేసినట్టు పువ్వాడ కుటుంబీకులు చెబుతున్నారు.ఖమ్మం నగరంలోని రోటరీ క్లబ్ వద్ద సెప్టెంబర్ 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు దివ్యాంగులకు కృత్రిమ పాదాలను పంపిణీ కార్యక్రమాన్ని చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పువ్వాడ కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

# సర్వజ్ఞ స్కూల్‌లో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు




**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** సర్వజ్ఞ పాఠశాల ప్రాంగణంలో గణేష్ చతుర్థి (వినాయక చవితి) వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో విశేషంగా అలరించారు.ఈ వేడుకల్లో పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కె. నీలిమ లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "ఏ మంచి పని ప్రారంభించినా విఘ్నేశ్వరుడిని పూజించడం మన సంప్రదాయం. విద్యార్థులు విఘ్నాలు తొలగి, విద్యారంగంలో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మన పాఠశాలలో పర్యావరణహిత (ఎకో-ఫ్రెండ్లీ) మట్టి వినాయకుడిని పూజించడం అభినందనీయం" అని తెలిపారు.పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ "భారతీయ పండుగలు మన సంస్కృతి, ఐక్యతలకు ప్రతీకలు. విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంచేందుకు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పిల్లలే స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయడం ఎంతో సంతోషకరం. గణేశుని ఆశీస్సులతో విద్యార్థులందరూ జ్ఞానాన్ని, సద్బుద్ధిని పెంపొందించుకోవాలి" అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు సమర్పించిన గణపతి భజనలు, శ్లోకాలు మరియు నృత్య రూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం స్వామివారి తీర్థప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పేదల సేవలో పువ్వాడ కుటుంబం

- 15 ఏళ్లుగా పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అనేక సేవా కార్యక్రమాలు
- పువ్వాడ జన్మదిన వేడుకకు సేవా కార్యక్రమం, దివ్యాంగులకు కృత్రిమ పాదాల వితరణ




**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** మానవతా సేవ, దాతృత్వం, సామాజిక బాధ్యతకు పెద్దపీట వేస్తూ ఖమ్మం జిల్లాలో పువ్వాడ కుటుంబం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ నిరంతరం సేవా స్ఫూర్తిని కొనసాగిస్తోంది. పువ్వాడ ఫౌండేషన్‌ను స్థాపించి, పేదలు, నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.పేదలకు ఉచిత వైద్య సేవలు, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు, మందుల పంపిణీ, గర్భిణులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతూ పేదలకు పువ్వాడ కుటుంబం భరోసాగా నిలుస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని వారికి సైతం అండగా నిలిచి, మానవతా దృక్పథంతో సేవలను అందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ పువ్వాడ కుటుంబం ప్రజలకు అండగా నిలిచింది. కరోనా బాధితులకు వైద్య సేవలు, మందులు, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ ఆపద సమయంలో ప్రజలకు తోడుగా నిలిచారు.అదేవిధంగా మమతా ఆసుపత్రి ద్వారా వైద్య సేవలను విస్తృతంగా అందిస్తూ, అనేక మంది పేదలు, నిరుపేదలు మరియు అవసరమైన వారికి వైద్యపరమైన సహాయాన్ని అందిస్తున్నారు. వైద్య రంగంలో సేవలతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ పువ్వాడ కుటుంబం దాతృత్వాన్ని చాటుకుంటోంది. ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వడం, పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం, అవసరమైన వారికి ఆపరేషన్లు మరియు మందులు అందించడం, దివ్యాంగులకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా “మానవ సేవే మాధవ సేవ” అనే భావనను ఆచరణలో చూపిస్తూ పువ్వాడ కుటుంబం తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.

**జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమం**

ఈ నేపథ్యంలో మమతా వైద్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 88 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేయనున్నారు. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించి, వారు మరింత స్వావలంబనతో ముందుకు సాగేందుకు తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. “జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమమే అర్థం” అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పువ్వాడ కుటుంబం సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలవనుంది. ఈ జన్మదిన వేడుక సేవా కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలుగా పువ్వాడ 75వ పుట్టిన రోజు నాటి నుంచి ప్రతి ఏడాది నిర్వహిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్నారు. ఖమ్మం నగరంలోని రోటరీ క్లబ్ వద్ద సెప్టెంబర్ 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు దివ్యాంగులకు కృత్రిమ పాదాలను పంపిణీ కార్యక్రమాన్ని చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పువ్వాడ కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మా కుటుంబం అంటే ఏమిటో ప్రజలందరికీ తెలుసు

- మా పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్న మా సోదరీ, ఆమె భర్త మాటలు నమ్మకండి
- రాబోయే రోజుల్లో ప్రజలే మంచి గుణ పాఠం చెప్పుతారు
- ప్రముఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా వైద్యులు వేము గంగరాజు



**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** కల్లూరు మండల పరిధి పెద్దకొరుకొండి గ్రామానికి చెందిన మాజీ గ్రామ మహిళా సర్పంచ్ వేము రత్తమ్మ, ఇస్సాకు దంపతులకు జన్మించిన ప్రథమ కుమారుడు అయినటువంటి వేము గంగరాజు పై ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా గంగరాజు సోదరి కొండా కనకరాణి, ఆమె భర్త కొండ సుందర్ రావు అనేక విధాలుగా బ్లాక్ మెయిల్ చేస్తూ అనేక రకాలుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలను గంగరాజు కొట్టి పారవేశారు. ఆయన సోదరి కనకరాణి ఆమె భర్త సుందర్ మాట్లాడే మాటల్లో అర్థం లేదు అని అటువంటి మాటలు ఈ ఉమ్మడి, ఖమ్మం జిల్లా ప్రజలు నమ్మవద్దు అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అంతే కాకుండా ఆమె ఆరోగ్యవంతంగా ఉండదని, వైద్యులే తెల్సారని ఆయన వాపోయారు. దీని వెనుక పెద్ద కుట్ర కూడా దాగి ఉందని గంగరాజు స్పష్టం చేశారు.

**డాక్టర్ గంగరాజు కు మా అండ, సత్యం కోసం మా స్వరం ...**

డాక్టర్ గంగరాజు పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను అసత్య ఆరోపణలను ఎవ్వరూ నమ్మవద్దని ఆయన అభిమానులు శ్రేయో భిలాషులు కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా కోరుతున్నామని ఒక మనిషి గురించి కొన్ని మాటలు విని తీర్పు చెప్పడం చాలా సులభం. కానీ ఆ మనిషి చేసిన సేవలను చూపించిన మంచి తనాన్ని కుటుంబం కోసం వేసిన త్యాగాలను ఎన్నో సంవత్సరాలుగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని అర్థం చేసుకోవడం మాత్రం అంత సులభం కాదని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అంటున్నారు. డాక్టర్ గంగరాజు ని దగ్గరగా చూసిన వారికి ఆయన, ఆయన నిజాయితీ ఏమిటో ఆయన మంచితనము సేవా భావం ఆప్యాయత ఏమిటో అందరికీ అర్థమయ్యేలా తెలుసని ఆయన మంచి తనాన్ని ఎవరూ బలహీనతగా భావించకూడదని, కనక రాణి కుటుంబంలోని ఆప్యాయమైన చెల్లెలు చిన్నప్పటి నుంచి అల్లారు ముద్దుగా పెంచి చదివించి వివాహం చేశామని వారి కుటుంబం ఎప్పుడు కష్టాల్లో ఉన్న, అన్ని రకాలుగా మా వంతు వారికి సహాయ సహకారాలు అందించిన ఘనత డాక్టర్ గంగరాజుకు, ఆయన సోదరుడు రాధాకృష్ణ కే దక్కుతుందని ప్రజలు అంటున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సొంత సోదరి అన్నదమ్ముల మీద ఇలా అనటం ఎంత భావ్యం మీరే తేల్చండి అంటూ కొండ సుందరం వ్యక్తిగత అభి ప్రాయాలు అపార్థాలు ఇతరుల మాటలు ఒక కుటుంబం బంధాన్ని దెబ్బతీయకుండా ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచించండి నిజం ఏమిటో మీ అంతరాత్మకు తెలుసని డాక్టర్ గంగరాజు మీ కుటుంబం కోసం ఏమి చేశాడో ఎన్ని త్యాగాలు చేశాడో అంతే కాకుండా కలపాల్సిన కుటుంబాలను విడదీయడం కాదని విడిపోయే మనసులను కలవడం గొప్పని జిల్లాలో ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు ఆయనే మన గంగరాజు డబ్బు మనిషికి ఎప్పుడు శాశ్వతం కాదని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ వ్యక్తిని అడిగినా కూడా ఆయనను మనము ఆరాధించే దేవుడులా పూజిస్తారని ప్రజలు నుండి ఎక్కడ విన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కానీ ఇంత జరిగినా కూడా గంగరాజు అభిమానులుగా మేము ఎవరిని కించపరచమని ఎవరితోనూ వ్యక్తిగతంగా శత్రుత్వం పెట్టుకోమని అన్యాయం జరిగినప్పుడు మౌనంగా కూడా ఉంటా మని మా మాటల్లో అవే ఆవేశం కంటే ఆత్మీయత ఉంటుందని మా స్పందనలో ద్వేషం కంటే నిజం ఉంటుందని మా పోరాటంలో వ్యక్తిగత కక్ష కాదు సత్యం న్యాయం కుటుంబం బంధాలు పరిరక్షణ మాత్రమే ఉంటుందని గంగరాజు అభిమానులు అనుకుంటున్నారు. అందులో భాగంగానే గంగరాజు మీరు ఒంటరిగా లేరు మీ మంచితనాన్ని సేవను వ్యక్తిత్వాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ మీ వెంటే ఉన్నామంటూ కాలం అన్నిటికీ సమాధానం చెబుతుందని అసత్యం ఎంత కాలం నిలిచినా చివరికి సత్యమే గెలు స్తుందని సత్యం కోసం న్యాయం కోసం కుటుంబా ఐక్యత కోసం మీరు ఎంతో పోరాటం చేస్తున్నారని జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. ఏది ఏమైనా మంచితనానికి ఆలస్యం ఉండొచ్చేమో కానీ ఓటమి ఉండదని వారు స్పష్టం చేశారు.

# నిన్ను నువ్వు మార్చుకుంటే, ప్రపంచాన్నే మార్చగలవు

- సర్వజ్ఞ ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆకెళ్ల రాఘవేంద్ర






**ఖమ్మం, సెప్టెంబర్ 12, నేటి శుభోదయ :** ఖమ్మంలోని సర్వజ్ఞ జూనియర్ కళాశాల (ఐఐటి – జేఈఈ, నీట్ అకాడమీ) ఆధ్వర్యంలో నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన “తరంగ్–2026” ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు స్థానిక భ్రమరాంబ గ్రాండ్ ఏ సీ కన్వెన్షన్ హాల్లో శనివారం అత్యంత ఉత్సాహభరితంగా, వైభవంగా జరిగాయి.కళాశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ సర్వజ్ఞ విద్యా సంస్థల ముఖ్య ఉద్దేశం విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేయడం మాత్రమే కాకుండా, సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమేనని తెలిపారు. అకాడమిక్స్‌తో పాటు విద్యార్థుల ఆల్‌రౌండ్ ప్రతిభకు తమ కళాశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.కళాశాల డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఐఐటి – జేఈఈ, నీట్ లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. కొత్తగా చేరిన జూనియర్ విద్యార్థులు తమ సీనియర్ల స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ “ఇది నీ లైఫ్, నీకు నచ్చినట్లు బ్రతుకు. నీలో హీరోని నిద్రలేపు. నిన్ను తిట్టినోడే తిరిగి గౌరవించేలా చేయి. ఇతరులతో పోల్చుకునే వాడు ఎప్పటికీ హ్యాపీగా ఉండలేడు!” అని అన్నారు.గురువుల ప్రాముఖ్యతను వివరిస్తూ, “పాఠాలు చెప్పడమే కాదు, లక్ష్యాన్ని నిర్దేశించి, క్రమశిక్షణను పెంపొందించి, ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఆశయాలకు ఆకారాన్ని ఇచ్చే వారే గురువులు” అని పేర్కొన్నారు. అలాంటి గురువులను కలిగి ఉన్న సర్వజ్ఞ విద్యార్థులు అదృష్టవంతులని అన్నారు.గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, ఫీమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ “నువ్వు జీవితంలో ఎదగాలంటే, నిన్ను నువ్వే మోటివేట్ చేసుకోవాలి” అని అన్నారు. “నాకు కొంచెం నమ్మకం ఇవ్వు, ఈ ప్రపంచాన్నే జయిస్తా!” అంటూ, విద్యార్థులు ఏదైనా సాధించాలంటే ముందుగా తమపై తమకు నమ్మకం ఉండాలని తెలిపారు.ఈ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, సంగీత కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కే నీలిమ , డీన్ జనార్ధన్ , ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620